Regd: No. H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

అన్యాదృశమైన ఆకర్షణీయ
PARAGON
NYLON SAREES
నైలాన్ చీరలు
ప్లెయిన్, ప్రింటెడ్, హ్యాండ్ ప్రింటెడ్‌లలో దొరుకును
బుల్‌చంద్ అండ్ కంపెనీ
"సిల్క్ ప్యాలెస్", అబిడ్ రోడ్, ఫోన్: 4233
(Khan & Sons)

ఆంధ్రజనత

చిరకాలము అందము చెడకుండా ఉండే రమ్యమైన దుస్తులు
వీనస్ డ్రెసెస్
బిల్కీ రెడీ మేడ్ దుస్తులు తయారు చేయువారు
Prop. T. చలపతిరావు & బ్రదర్స్
హెడ్ ఆఫీస్ విజయవాడ. బ్రాంచ్ 5-1-07 నారాయణగూడ సికింద్రాబాద్.
గమనిక:- ఆర్డర్లపై లైరింగ్ చేయబడును.

సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 25-1-1959 సంచిక 202

200023

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

కాంగ్రెస్ సంస్థ నుంచి శ్రీ చెన్నారెడ్డి ప్రభృతుల నిష్క్రమణ

విజయవాడ సమావేశంలో తిరుగుబాటు వర్గం నిర్ణయం

కొత్త పార్టీని స్థాపించాలని సంకల్పం

విజయవాడ, జనవరి 24

కాంగ్రెస్‌పార్టీ నుంచి వైదొలగి కొత్త రాజకీయపక్షం స్థాపించుకోవాలని డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమైన తిరుగుబాటు కాంగ్రెస్ వాదుల ముఠా తీర్మానించినది.

అసెంబ్లీసభ్యులు 24 మంది, ఎగువ సభసభ్యులు ఇద్దరు, పార్లమెంటుసభ్యులు ఇద్దరు, తిరుగుబాటు కాంగ్రెస్‌వాదుల ముఠా సమావేశంలో పాల్గొన్నారు. వీరుగాక తిరుగుబాటు ముఠా నాయకులను సమర్థించే 600 మంది కాంగ్రెస్ వాదులు సమావేశానికి హాజరైనారు. సమావేశం ఎట్టి నిర్ణయాలు చేసినా వాటికి బద్ధులమై ఉండగలమని మరి 16 మంది తిరుగుబాటు కాంగ్రెస్.ఎమ్.ఎల్.ఏలు లిఖితపూర్వకంగా డాక్టర్ చెన్నారెడ్డికి తెలియజేశారని చెప్పబడుతున్నది.

మొత్తం 302 మంది సభ్యులుగల రాష్ట్రశాసనసభ్యులలో ఐక్యకాంగ్రెస్ పక్షం సభ్యులు 206 మంది ఉన్నారు.

తిరుగుబాటు ముఠాకు చెందిన 41 మంది కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏలు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను గూర్చి లోగడ ప్రధాని శ్రీ నెహ్రూకు ఫిర్యాదు చేసుకొన్నారు.

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు ఎంతగా ఓపిక పట్టినప్పటికీ, కాంగ్రెస్ హైకమాండ్ వారి మొరను ఆలకించలేదని డాక్టర్ చెన్నారెడ్డి తన ప్రసంగంలో ఆరోపించారు. తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోవటంవల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదు గనుక వైదొలగాలని నిశ్చయించబడినదని ఆయన అన్నారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ గౌతు లచ్చన్న నిష్క్రమణ తీర్మానాన్ని ప్రతిపాదించారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని ఆయన సమీక్షించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను, కార్యక్రమాలను రాష్ట్ర మంత్రి వర్గం అమలులో పెట్టలేక పోయినదని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం నశించినదనీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఒక తెగ వ్యవహారమైనదనీ తీర్మానంలో పేర్కొనబడినది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి గారి స్వంత సంస్థగామారిపోయి ఆయన. ఆయన సహచరుల ప్రయోజనాలకు పాటు పడుతున్నదని కూడా తీర్మానంలో విమర్శించారు.

పరిపాలనలో ఆశ్రితజన పక్షపాతం, అవినీతి ప్రబలినవనీ, ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యవసాయి, పారిశ్రామిక, పన్ను విధింపు విధానాలు ప్రజాహితమానికి ప్రమాదకరంగా పరిణమించాయనీ, ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో తెలంగాణకు ఇవ్వబడిన హామీలు విస్మరించ బడినవని తీర్మానంలో పేర్కొనబడినది.

1955 వ సంవత్సరం ఎన్నికల సమయంలో ఐక్య కాంగ్రెస్ పక్షం ఏర్పాటుకుగాను చేసుకొనబడిన ఒప్పందం ఉల్లంఘించ బడినదని విమర్శించబడినది.

కొత్తపార్టీ స్థాపనకుగాను వివరాలను రూపొందించటానికి సమావేశం ఒక సారథ్య సంఘాన్ని నియమించినది. కొత్తపార్టీ ఆశయాలను, కార్యక్రమాన్ని రూపొందించటం, ఫిబ్రవరి నెలలో హైదరాబాద్ నగరంలో ఒక పెద్ద సమ్మేళనం జరపటం మొదలైన పరులు కూడా సంఘానికి పురమాయించబడినవి.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొనవి.

మాజీముఖ్యులు, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ గౌతు లచ్చన్న, డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు, మాజీ ఉపమంత్రి శ్రీ అరిగె రామస్వామి, శ్రీ యుతులు బొమ్మకంటి సత్యనారాయణ కాకాని వెంకటరత్నం, జె. కృష్ణావతారం, జె. చంద్రమౌళి, జి. పరంధామయ్య, ఎస్. గోవిందరాజులు, పి. శ్రీరాములు, ఎస్. జగన్నాథం, బి. అప్పారావు, సి. హెచ్. సత్యనారాయణ, టి. హయగ్రీవాచారి, డి. శ్రీనివాసరావు, డి. ఎస్. హనుమంతరావు, బి. కేశవరెడ్డి జి. రామలింగం, ఎమ్ బాపయ్య చౌదరి, జి. బాపయ్య టి రాఘవదాసు, అలపాటి వెంకట్రామయ్య, సి. హెచ్ పరశురామ్‌నాయుడు, బాచిన సుబ్బారావు (అసెంబ్లీ సభ్యులు)

పార్లమెంట్‌సభ్యులు ఎస్. చెన్నారెడ్డికూడా సమావేశానికి హాజరైనారు.

1959-60 రాష్ట్ర బడ్జెట్

మంత్రివర్గం పరిశీలన

హైదరాబాద్, జనవరి 24

వచ్చే సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌ను నేడుఇక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రిమండలి పరిశీలించినది.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బడ్జెట్‌ను ఫిబ్రవరి 20 వ తేదీన అసెంబ్లీకి సమర్పిస్తారు.

ధాన్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వం హస్తగతం చేసుకోవటానికిగాను అవసరమైన ఆర్థికవ్యవహారాలు, గోడౌన్ ఏర్పాట్లు మున్నగు వాటి నిగూర్చి మంత్రిమండలి లోపు కూడా సమావేశమై ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు.

మిగులు జిల్లాలలో కేంద్రప్రభుత్వాధికారులకుబదులు రాష్ట్ర ప్రభుత్వాధికారులు ధాన్యం సేకరణ జరపగలరని ఇటీవల ఢిల్లీలో ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చినతర్వాత వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు విలేఖరులకు తెలియజేశారు.

ఉభయగోదావరి జిల్లాలుగుంటూరు, కృష్ణాజిల్లాలలో మాత్రమే గాక రాష్ట్రంలోని మిగులు ప్రాంతాలన్నింటిలోనూ ధాన్యం సేకరణ జరగగలదనికూడా ఆయన వెల్లడించారు. నాలుగు లక్షల టన్నులమేరకు సేకరణ జరపటానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్టు శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు.

వెస్ట్ క్రికెట్

222 పరుగులు చేసి ఇండియా ఔట్

మద్రాస్, జనవరి 24

వెస్ట్ ఇండీస్, ఇండియాల మధ్య ఇక్కడ జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్ట్‌లో నేడు ఇక ఆట అరగంటకు ముగుస్తుందనగా భారత జట్టు వారు 222 పరుగులుచేసి అంతా ఔట్ అయ్యారు.

వెస్ట్ ఇండీస్‌వారు తమ రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి ఒక వికెట్ కూడా నష్టపోకుండా ఆట ముగిసేసరికి 8 పరుగులు చేసారు.

వెస్ట్ ఇండీస్‌వారు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 500 పరుగులు చేసారు.

ఇండియా మొదటిఇన్నింగ్స్‌ముగిసేసరికి స్కోర్‌లో 278 పరుగుల మేరకు తమదే పైచెయ్యిగా ఉన్నప్పటికి వెస్ట్ ఇండీస్‌వారు ఇండియా జట్టును "ఫాలో ఆన్" చేయమన లేదు.

స్కోర్ వివరాలు

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్ 500, ఇండియా మొదటి ఇన్నింగ్స్ 222, రాంకు బి సోబర్స్ 49; ఎస్. సేనగుప్త సి సోబర్సు బి హాల్ 1; యు. జి. జోషి సి అలగ్జాండర్ బి గిల్‌క్రిస్ట్ 17; ఎన్. జె. కంట్రాక్టర్ రన్ ఔట్ 22; ఆర్. ఉమ్రిగర్ సి అలగ్జాండర్ బి హాల్ 4; జి. ఎస్. రామ్‌చందర్ సి గిల్‌క్రిస్ట్ బి అట్కిన్సన్ 30; ఎ. జి. కృపాల్‌సింగ్ సి హాల్ బి సోబర్సు 58; మిన్నూ మంకడ్ బి గిల్‌క్రిస్ట్ 4; సి. జి. బోర్డే సి స్మిత్ బి సోబర్సు 0; సురేంద్రనాథ్ ఎల్ బి డబ్ల్యు బి సోబర్సు 0; గుప్తే నాట్ ఔట్ ఎక్స్‌ట్రాస్ 42; మొత్తం 222.

వికెట్ల పతనం: 1-11, 2-60, 3-102, 4-124, 5-131, 6-133, 7-147, 8-221, 9-222.

బౌలింగ్ వివరాలు

గిల్‌క్రిస్ట్	18-9-44-2
హాల్	22-7-57-2
ఎట్‌కిన్‌సన్	16-3-1-1
సోబర్స్	18-1-8-26-1
స్మిత్	5-0-22-0

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు. తూర్పుగోదావరిజిల్లా
ప్రశస్తమైనఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలిముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలుకలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్



పౌర వారోత్సవాల సందర్భంగా ఇటీవల నగరంలో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు

శాస్త్రజ్ఞులకు నెహ్రూ మందలింపు

ప్రభుత్వంపై విమర్శల ఖండన

న్యూఢిల్లీ, జనవరి 24

శాస్త్ర విజ్ఞానరంగంలో జరిగే పరిశోధనలు అన్యోన్యమైన, పరస్పర విరుద్ధమైన మార్గాలద్వారా సమస్యల పరిష్కారానికి పూనుకోరాదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ హెచ్చరించారు.

భారతీయ శాస్త్రజ్ఞుల సంఘం వార్షిక సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో ప్రధాని శ్రీ నెహ్రూ పైవిధంగా హెచ్చరించారు. 1947 లో ఏర్పడిన ఈ సంఘానికి ప్రధాని శ్రీ నెహ్రూ మొదటి అధ్యక్షుడుగా వ్యవహరించారు.

భారతదేశం సాధించినవాటిని ఇతర దేశాలు సాధించినవాటితో పోల్చి, అంకెలు తక్కువ ఉన్నవనటం సబబు కాదనీ, మనదేశపు గత రెండువందల సంవత్సరాల చరిత్ర మరచి అమెరికా, బ్రిటన్, రష్యాలు సాధించిన విజయాలతో మనం సాధించిన వాటిని పోల్చరాదనీ ఆయన అన్నారు.

వైజ్ఞానిక రంగంలో మనం సాధించిన అభివృద్ధిని విదేశాలనుంచి వచ్చిన నిపుణులు స్వేచ్ఛ ప్రశంసించారనీ, అయితే ఇంకా ఎక్కువగా కృషి జరగరాదని తన భావం కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

సంఘం అవలంబించిన పరస్పర విరుద్ధ వైఖరులను ఆయన విమర్శించారు. మూడవ పంచవర్ష ప్రణాళికలో భారతీయ శాస్త్రజ్ఞుల సహాయంకోరబడటంలేదనీ, విదేశాలనుంచి విపరీతంగా "నిపుణుల దిగుమతి" జరుగుతున్నదనీ సంఘం రూపొందించిన ముసాయిదా తీర్మానాలను దృష్టిలో పెట్టుకొని శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు. సంఘం తీర్మానాలు తనకు బాధ కలిగించాయని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

తీర్మానాలను రూపొందించడంలో అశాస్త్రీయమైన వైఖరి అవలంబించబడినదని శ్రీ నెహ్రూ విమర్శించారు. పరస్పర విరుద్ధమైన వైఖరులను, లోపంతో కూడుకొన్న వైఖరిని తీర్మా

(మిగతా 4వ పేజీలో)

అమెరికా రాయబారి శ్రీ బంకర్

వచ్చే నెల రెండవ వారంలో హైదరాబాద్ రాక

హైదరాబాద్, జనవరి 24

ఫిబ్రవరి నెల రెండవ వారంలో అమెరికన్ రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తారు.

ఇక్కడ మూడు రోజుల పాటు ఉండి ఆయన ఢిల్లీ వెడతారు.

బ్రిటిషు కామరూన్సు భవితవ్యం

ఐక్యరాజ్య సమితి పరిశీలకుల ఏకగ్రీవ నివేదిక

ఐక్యరాజ్యసమితి, జనవరి 23

బ్రిటిష్, ఫ్రెంచి కామరూన్స్ భవితవ్యం గూర్చి ఐక్యరాజ్య సమితి పరిశీలకులు ఏకగ్రీవ నివేదిక సమర్పించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

1960 లో స్వాతంత్ర్యం పొందనున్న నైజీరియాతో బ్రిటిష్ కామరూన్స్, ఉత్తరభాగాన్ని చేరటానికి అక్కడ అధిక సంఖ్యాకులైన ముస్లిములు అంగీకరించారు గనుక అక్కడి ప్రజలతో కామరూన్స్ భవితవ్యం గూర్చి సంప్రతించ నవసరం లేదని నివేదికలో సిఫార్సు చేయబడినది. ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణ లేకుండా ఆ ప్రాంతాన్ని నైజీరియాలో చేర్చి వేయాలని నివేదికలో పేర్కొనబడినది.

ఫ్రెంచి కామరూన్స్‌కు 1960 జనవరి నెలలో స్వాతంత్ర్య మివ్వబడ గలదని లోగడ వాగ్దానం చేయబడినది. ఫ్రెంచి కామరూన్స్ సర్వతంత్ర స్వాతంత్ర్యేచ్ఛ కలదని నివేదికలో అభిప్రాయం ప్రకటించబడినది. వచ్చే సంవత్సరం ఫ్రెంచి కామరూన్స్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఆ ప్రాంతంపై ట్రస్టు షిప్‌ను రద్దుపరచాలని కూడా సమితి పరిశీలకులు సిఫార్సు చేశారు.

నివేదిక సమర్పించిన ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు నలుగురిలో భారతీయుడు శ్రీ ఆర్. జైపాల్ కూడా ఉన్నారు.

బెర్లిన్ సమస్యపై ప్రాక్ పశ్చిమ సమావేశం

మికోయాన్ సూచన

మాస్కో, జనవరి 24

బెర్లిన్ భవితవ్యంపై ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య చర్చలు జరగాలని సోవియట్ ఉప ప్రధాని శ్రీ మికోయాన్ నేడు ఇక్కడ సూచించారు.

అమెరికాలో మూడు వారాల పాటు పర్యటించి స్వదేశం చేరుకొన్న 24 గంటల తర్వాత పత్రికా విలేఖరుల గోష్ఠిలో జరిపిన సందర్భంలో శ్రీ మికోయాన్ పై సూచన చేశారు.

రష్యా, అమెరికాల మధ్య వాణిజ్యం వృద్ధికి అవకాశాలు

వాషింగ్టన్, జనవరి 24

రష్యాలో వాణిజ్యాన్ని వృద్ధి చేసుకొనటానికి అమెరికా సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నదని, అయితే సాధారణ వాణిజ్య మార్గాల్లోనే ఇది జరగాలని వాంఛించబడుతున్నదనీ అమెరికన్ అధికారి ఒకరు నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

అమెరికా, రష్యాల వాణిజ్యం విషయమై సర్వే జరగాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినట్టు వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. ఈ విషయమై వాణిజ్య వర్గాలలో అభిప్రాయ భేదాలున్నట్టు ఆయన వెల్లడించారు.

రష్యాకమ్యూనిస్టుపార్టీ నుంచి ప్రధాని టర్కమను బర్తరఫ్

మాస్కో, జనవరి 23

సోవియట్ రిపబ్లిక్ టర్కమేనియా ప్రధాని సుఖన్ బాజేవ్ లెనిస్ట్ పార్టీ విధానాలను వ్యతిరేకించినందుకుగాను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నుంచి బర్తరఫ్ చేయబడినట్టు టర్కమన్ పత్రిక "ఇస్కారా" ప్రకటించినది.

టర్కమన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పదవినుంచికూడా ఆయన ఇటీవల తొలగించబడ్డాడు.

సుప్రీం సోవియట్‌లో ఆయన సభ్యత్వం కూడా త్వరలో రద్దు కావటం తథ్యమని భావించబడుతున్నది.

పాకిస్తాన్‌లో రాడార్ కేంద్రం నిర్మాణం

కరాచీ, జనవరి 23

పాకిస్తాన్ వాయవ్య సరిహద్దు ప్రాంతంలో పనిచేస్తున్న అమెరికన్ ఇంజనీర్లు అక్కడ ముందుగా హెచ్చరిక చేసే రాడార్ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్టు పాకిస్తాన్ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

బాగ్దాద్ కూటమి కార్యక్రమం క్రింద పై కేంద్రాన్ని నిర్మిస్తున్నారట.

మెల్బోర్న్‌లో వడగాడ్పులు

మెల్బోర్న్, జనవరి 24

వారంరోజులక్రితం ఇక్కడ వడగాడ్పులు ప్రారంభమైన తర్వాత వడదెబ్బవల్ల 21 మంది పసిపిల్లలు మరణించారు.

పసిపిల్లల మరణాలు అధికంగావటం కారణంగా ఎయిర్ కండిషనింగ్ యంత్రాలు, ఫ్యాన్లకోసం మెల్బోర్న్ హాస్పిటల్ రేడియో సాధనం ద్వారా ప్రభుత్వానికి అత్యవసరవిజ్ఞప్తి చేసినది.

లలిత కళల ఎకాడమీ స్థాపన

రాష్ట్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్, జనవరి 24

చిత్రకారులను, తదితర కళాకారులను ప్రోత్సహించే నిమిత్తం లలిత కళల ఎకాడమీని స్థాపించాలన్న ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపరిశీలిస్తున్నదని ఆర్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడిక్కడ వెల్లడించారు.

పారిశ్రామిక ప్రదర్శనంలో అఖిల భారత లలిత కళల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విషయాన్ని తెలియజేశారు.

మరో ఇద్దరు వీధి రోమియోల అరెస్టు

హైదరాబాదు, జనవరి 24

వెంకట్రామరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులను ఏడిపిస్తున్న వీధి రోమియోలలో మరి ఇద్దరిని నేడు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి పేర్లు షామ్, సర్వార్ హనీఫ్.

"నవశక్తి" ఎడిటర్ అరెస్టుకు వారంట్ జారీ

సికిందరాబాద్, జనవరి 24

"నవశక్తి" సంపాదకుని అరెస్టుకు సికిందరాబాద్ సెషన్సు జడ్జి వారంట్ జారీచేసారు.

మాజీ విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీర్ కీ॥ శే॥ సోమయాజులుగారికి వ్యతిరేకంగా కొన్నివ్యాసాలు ప్రచురించినందుకు ప్రభుత్వం పెట్టినకేసు నేడు విచారణకు వచ్చినప్పుడు శ్రీ పద్మనాభరాజు కోర్టులో గైర్ హాజరైనారు. ఇది గమనించి, సెషన్సుజడ్జి శ్రీ పద్మనాభరాజుపై అరెస్టు బైలబుల్ వారంట్ జారీచేసారు.

ఆఫీసుపని తప్పించి వేరొక పని చేయరాదు

ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 24

ఆఫీసు పనివేళల తర్వాత నైనాసరే యాదృచ్ఛికంగా కాని, అప్పుడప్పుడు కాని వేరొక పని చేయటానికి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సర్వ సాధారణంగా అనుమతి ఇవ్వబడదని నేడొక అధికార ప్రకటన వెలువడినది.

వేరొకపని ఏదీ చెయ్యరాదని నిషేధించటంలో ప్రభుత్వోద్దేశం ఉద్యోగుల సమర్థత చెడకుండా చూడటమేనని పై ప్రకటనలో స్పష్టంచేశారు.

కొల్లాపూర్, జనవరి 24

నిన్న సాయంత్రం నిపానివద్ద ప్రదర్శనలు జరిపిన ఐదుగురు సరిహద్దు సత్యాగ్రహులు అరెస్టయినారు.

బాగ్దాద్ రాజ్యాల అభివృద్ధికి ప్రత్యేకనిధి ఏర్పాటు

ఆర్థిక సంఘ సమావేశం నిర్ణయం

కరాచీ, జనవరి 24

బాగ్దాద్ కూటమి ఆర్థిక సంఘం 1,50,000 డాలర్ల పెట్టుబడితో ఒక సాంకేతిక నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినది.

బాగ్దాద్ కూటమి ఆర్థిక సంఘం సమావేశం నిన్న ఇక్కడ ముగిసినది.

ఈ నిధి ద్వారా బాగ్దాద్ రాజ్యాలు ఒకరికొకరు పరస్పరం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసుకోవటానికి, అభివృద్ధి చెందిన దేశాలు వెనకబడిన దేశాలకు నిపుణుల సహాయాన్ని అందజేయటానికి అవకాశాలు లభించగలవు.

పై నిధికి బ్రిటన్, అమెరికా మరొక 50,000 డాలర్లు అందజేస్తాయి. తక్కిన మొత్తాన్ని పాకిస్తాన్, టర్కీ, ఇరాక్ తక్కిన సభ్య రాజ్యాలు కలిసి సమకూరుస్తాయి.

ఇంతే గాక, ఆర్థిక సంఘం ఆమోదించిన పథకాల నిమిత్తం బ్రిటన్‌లో మరో 8,50,000 పౌనుల మొత్తాన్ని అదనంగా అందజేయటానికి సంసిద్ధతను తెలియజేసింది. ఇంతకు ముందు బ్రిటన్ 20 లక్షల పౌనుల ధన సహాయాన్ని అందజేసి ఉన్నది.

చేనేత బుష్‌షర్టింగులలో సరిక్రొత్త స్టాకు
విజై సేల్స్ ఎంపోరియం
మొదటి అంతస్తు, కపూర్‌చంద్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
(A.A.) ఫోన్: 5427

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్
పృథ్వీరాజ్ కపూర్
తమ సుప్రసిద్ధ నాటకాలను ఎగ్జిబిషన్ థియేటర్‌లో
ప్రతిరోజు మళ్ళీ రాత్రి 9 గంటలకు ప్రదర్శిస్తారు

25.1.1959	...	"పృథ్వీ"
26.1.1959	...	"పఠాన్"
27.1.1959	...	"కిసాన్"
28.1.1959	...	"పైసా"-రాత్రి 9-30కు

ప్రవేశ రుసుములు: రు. 10, 5, 3, 2, 1
అడ్వాన్స్ బుకింగు ఎగ్జిబిషన్ సెంట్రల్ గేటువద్ద గలదు
ప్యాసులు, సీజన్ టిక్కట్లు ఈ ప్రదర్శనకు చెల్లవు.

విశ్వావసు నామ సంవత్సరం
ఆదివారం, జనవరి 25, 1959
పుష్య బ॥ పాడ్యమి
పాడ్యమి రా॥ 1-10
పుష్యమి మ॥ 12-18
వర్జ్యం రా॥ 1-6 మొ॥ 2-42 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

ఆదివారం, జనవరి 25, 1959

సమంజసం

తెలంగాణా రాజకీయ బాధితులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలని తెలంగాణా రాజకీయ బాధితుల సమ్మేళనం ఒక తీర్మానంలో కోరినది.

ఆంధ్ర ప్రాంతంలో స్వాతంత్ర్యోద్యమ వీరులుగా కారాగారవాసం అనుభవించిన వెక్కు మందికి ప్రభుత్వం భూములు పంచిపెట్టి, వారికి జీవనోపాధి కల్పించినది. ఈ కార్యక్రమం ఇంకా సాగుతున్నది.

రాజకీయ బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలన్న సూత్రాన్ని ప్రభుత్వం అంగీకరించినప్పుడు, తెలంగాణా రాజకీయ బాధితులకు కూడా అట్టి సౌకర్యాన్ని కల్పించక పోవటం విచక్షణ కాగలదు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేయటంలో తెలంగాణా ప్రజలు ఆంధ్ర ప్రజలకు ఏ విధంగాను తీసిపోలేదు. ఆంధ్రకేసరి ప్రకాశంగారితో సరిపోల్చదగు వీరాగ్రేసరులు తెలంగాణాలోనూ ఉద్భవించారు. శ్రీమాడపాటి హనుమంతరావు, శ్రీ బూర్గుల రామకృష్ణరావు, కీర్తిశేషులు జమలాపురం కేశవరావు, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన తెలంగాణా పాయకులతో సాటియైన దేశభక్తులు దేశంలో బహు కొద్ది మంది మాత్రమే కనిపిస్తారనటంలో వీసమంతైనా అతిశయోక్తి లేదు. వీరంతా గొప్ప పేరుప్రఖ్యాతులు గడించారు. వీరు ప్రభుత్వ సహాయాన్ని ఆశించి ఉండలేదు. కాని, స్వాతంత్ర్యోద్యమంలో అష్టకష్టాలు పడి, అనేక త్యాగాలు చేసి, జీవనాధారంలేక అల్లాడుతున్న అజ్ఞాత వీరులు తెలంగాణా గడ్డపై అనేకమంది ఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది. రాజకీయ రంగంలో ఇంతవరకు చేసిన కృషి వల్ల మరొక వృత్తిని చేపట్టలేని స్థితిలో ఉన్నారు వీరు. వారొక వేళ మరోవృత్తిని చేపట్టినా లోకం హర్షించదు. అది వాంఛనీయం కాదు కూడా. వీరిని తగు విధంగా ఆదుకొని, రాష్ట్రంలో నిష్కల్మషమైన ప్రజా సేవకుల కొరత లేకుండా చూడ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. నిజానికి ఇది రాజకీయ బాధితులు వారంతట వారు అభ్యర్థించదగిన విషయం కాదు. వారు అడిగిన తర్వాతనైనా తగు ఆర్థిక సహాయం చేయకపోవటం సమంజసం కానేరదు. అందుచేత, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి, తెలంగాణా రాజకీయ బాధితులకు కూడా సత్వరంగా ఆర్థిక సహాయం అందజేయటానికి తగు చర్యలు గైకొన గలదని ఆశిస్తున్నాం.

వైరోబీలో ఆఫ్రికన్ సమావేశాలపై నిషేధం

వైరోబీ, జనవరి 22

వచ్చే నెల రాణి మాతకెన్యా పర్యటన సందర్భంగా ప్రవేశపెట్టబడిన ఆఫ్రికన్ రాజకీయ సమావేశాల నిషేధం వైరోబీ ప్రాంతానికి మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

వలసలో ఆఫ్రికన్ సమావేశాలన్నీ నిషేధించబడలేదనీ, లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని ఆఫ్రికన్ సభ్యులకు ఇప్పటి నుంచి ఫిబ్రవరి మొదటి తేదీవరకు 14 సమావేశాలు జరుపుకొనటానికి ప్రభుత్వం అనుమతించినదనీ ఆయన అన్నారు.

ప్రజా భద్రతకు భంగకరం కానంత వరకు అన్ని వర్గాల వారికి వాక్స్వాతంత్ర్యం ఉండాలన్న ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదని ఆయన అన్నారు.

గత 16 వ తేదీన పై నిషేధం అమలోకి వచ్చినది.

కమ్యూనిస్టు దేశాలతో సాంస్కృతిక ఒప్పందాలు

ఇరాక్ సంకల్పం

బాగ్దాద్, జనవరి 23

కమ్యూనిస్టు దేశాలతో సాంస్కృతిక ఒప్పందాలను చేసుకొనటానికి ఇరాక్ సంకల్పించినది.

ఒప్పందం ముసాయిదా ప్రతులను ఇరాక్ ఎనిమిది కమ్యూనిస్టు దేశాలకు పంపినట్టు ఇక్కడ వెలువడిన పత్రికా వార్తలవల్ల తెలిసినది. రష్యా, చైనా, తూర్పుజర్మనీ, హంగెరీ, చెకోస్లోవేకియా, పోలండ్, బల్గేరియా, రుమేనియా దేశాలకు ఒప్పందం ప్రతులు పంపబడినవి.

అమెరికా జ్యూపిటర్ రాకెట్

విజయవంతంగా మరో ప్రయోగం

కేప్ కాన్వెరాల్, జనవరి 22

అమెరికా రక్షణశాఖ నిన్న రాత్రి ఇక్కడనుంచి ఒకజ్యూపిటర్ రాకెట్‌ను (యూరప్‌లోని వాటో దళాలకు ఇటువంటిదాన్నే సమకూరుస్తారట) ప్రయోగించినట్టు, అది అన్నివిధాలా విజయవంతమైనట్టురక్షణ శాఖ ప్రకటించినది. అనుకొన్న దూరంవెళ్ళి రాకెట్ జయప్రదంగా నిర్దేశించ బడిన గమ్యం చేరుకొన్నదట.

రక్షణశాఖకుచెందిన శాస్త్రజ్ఞులు ఒక ఓడలోఎక్కి ఇన్‌ఫ్రారెడ్ కెమేరాలతో రాకెట్ భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశిస్తున్నప్పుడు దాని గమనమార్గాన్ని చిత్రాలు తీశారు.

డిసెంబర్ 6 వ తేదీన అమెరికా రక్షణశాఖ ప్రయోగించిన జ్యూపిటర్ రాకెట్ చంద్రమండల మార్గంలో మూడవవంతుకంటె ఎక్కువప్రయాణం చేసినది.

కృశ్చేవ్‌తో ఫిన్‌లాండ్ ప్రధాని సంభాషణలు

హెల్సింకీ, జనవరి 22

ఫిన్‌లాండ్ అధ్యక్షుడుఉర్హో కెకోనెన్ ఈరోజున లెనిన్‌గ్రాడ్‌లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో సంభాషణలు జరిపారు. లెనిన్‌గ్రాడ్ పట్టణ సోవియట్ అధ్యక్షుని ఆహ్వానంపై ఫిన్‌లాండ్ అధ్యక్షుడు ప్రస్తుతం లెనిన్‌గ్రాడ్‌లో అనధికారికంగా పర్యటిస్తున్నారు. ఫిన్‌లాండ్ అధ్యక్షుడు గత వేసవిలో సోవియట్ యూనియన్‌లో పర్యటించినప్పుడు లెనిన్‌గ్రాడ్‌లోజరిగే సాంస్కృతిక కార్యకలాపాలను చూడటానికి రావలసినదిగా అప్పట్లో ఒక ఆహ్వానాన్ని ఆయనకు అందజేయటం జరిగినది.

స్వేచ్ఛా ఎన్నికలద్వారా జర్మనీ పునరేకీకరణ

అమెరికా వైఖరి వివరణ

వాషింగ్‌టన్, జనవరి 22

స్వేచ్ఛా ఎన్నికల ద్వారానే జర్మనీ పునరేకీకరణ జరగాలని తమ వైఖరి అయినట్టు అమెరికా విదేశాంగ శాఖ నేడు మరోసారి ప్రకటించినది.

జర్మనీ సమస్యపట్ల అనుసరించదగు మరొక కొత్త విధానాన్ని గురించి విదేశాంగ శాఖతోను, మిత్రరాజ్యాలతోను సంప్రదింపులు జరుగుతున్నాయని కూడా తెలుపుతున్నది.

సుకార్నో ఇలియా, (సింహళం) జనవరి 23

యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో, సింహళ ప్రధాని శ్రీ బండారునాయకె గార్లు నేడు ఇక్కడ సమావేశమై రెండు గంటల పాటు చర్చలు జరిపారు.

ప్రతి జిల్లాలోను అగ్నిమాపక కేంద్రాల స్థాపన

హైదరాబాదు, జనవరి 23

మూడేళ్ళలో ఆంధ్రప్రదేశ్‌లోని అతిజిల్లాలోనూ అగ్నిమాపక కేంద్రాలు స్థాపిత మౌతవని తెలుస్తున్నది.

ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో 27, తెలంగాణా ప్రాంతంలో 6 అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. తెలంగాణాలోని కేంద్రాలలో 5 జంటనగరాల్లోనూ, ఒకటి వరంగల్‌లోనూ ఉన్నాయి. అగ్నిమాపక దళాల డైరెక్టరుగా నియమించబడిన పోలీసు అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్‌గారు ప్రతి జిల్లాలోనూ అగ్నిమాపక కేంద్రాలు స్థాపించే పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించారని తెలుస్తున్నది.

ఈ సంవత్సరం రెండు అగ్నిమాపక కేంద్రాలను, ఒకటి నిజామాబాద్‌లోనూ, మరొకటి తూర్పు గోదావరిజిల్లా అమలాపురంలోనూ ప్రారంభించే పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. వచ్చే సంవత్సరం కొత్త గూడెం, సూర్యాపేట, గూడూరు, అనకాపల్లి పట్టణాలలో అగ్నిమాపక కేంద్రాలు స్థాపించబడతవి.

వర్తమాన సంవత్సరంలో స్థాపించబడుతున్న అగ్నిమాపక కేంద్రాలకు మొత్తం 2,52,400 రూపాయలు ఖర్చవుతుంది.

ఆదిలాబాదు జిల్లాలో పన్నుల రెమిషన్

రెవెన్యూ మంత్రి వద్దకు రాయభారం

హైదరాబాద్, జనవరి 23

రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షవర్గ డిప్యూటీ నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారున్నూ, ఆంధ్ర ప్రదేశ్ కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. విలక్ష్మణరావుగారున్నూ రెవెన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావుగారిని నిన్న కలుసుకొని ఆదిలాబాద్ జిల్లాలో వాణిజ్య పంటలపై పన్నులు రెమిషన్ యివ్వవలసిన ఆవశ్యకతను వివరించి చెప్పారు. ఈ విషయమై ఆదిలాబాద్ కలెక్టరు నుంచి నివేదిక అందగానే చర్యతీసుకుంటానని మంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

తాండూరు కార్మికులు సమ్మె విరమించే అవకాశం

హైదరాబాద్, జనవరి 23

తాండూరు-నవంగి రాతిగనుల కార్మికులు తాము ప్రారంభించిన సమ్మెను విరమించే, అవకాశం ఉన్నది. కార్మికులకు, యజమానులకు మధ్య యేర్పడిన తగాదాను ప్రభుత్వంవారు పారిశ్రామిక ట్రిబ్యునల్ విచారణకు పంపడం వల్ల కార్మికులు సమ్మెను విరమించవచ్చునని తెలుస్తున్నది.

ఒవాసీ విడుదలకు మజ్లిస్ విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 23

రిపబ్లిక్ దినాన పోలీసుచర్యనాటి ఇతర ఖైదీలతోపాటు శ్రీ అబ్దుల్ వాహిద్ ఒవాసీని విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నేడొక తీర్మానం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

శ్రీ ఒవాసీ విడుదల చేయటం వల్ల రాష్ట్ర ముస్లింలలో సుహృద్భావం ఏర్పడగలదనీ, ఆయనను ఇంకా నిర్బంధములో ఉంచటం ప్రజాస్వామ్యానికి అనుగుణంగా లేదనీ తీర్మానంలో పేర్కొనబడినది.

రజాకార్ నాయకుడు కాశిం రజ్వీ పాకిస్తాన్‌కు పారిపోతున్నపుడు శ్రీ ఒవాసీ మజ్లిస్ అధ్యక్షుడుగా నామినేట్ చేశాడు. శ్రీ ఒవాసీ కార్యకలాపాలు దృష్ట్యా ప్రభుత్వం గత మార్చినెలలో ఆయనను అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచినది.

సమాజాభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

పట్టంచెర్వు వద్ద పార్లమెంట్ సభ్యుల శిబిరం ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 23

ఈ నెల 29 వ తేదీ నుంచి ఫిబ్రవరి నాలుగవ తేదీ వరకు పార్లమెంట్ సభ్యుల బృందం ఒకటి ఇక్కడ జరుపనున్న సమాజాభివృద్ధి కార్యకలాపాల పరిశీలనకు ఏర్పాట్లన్నీ పూర్తి కావచ్చినవి.

పట్టంచెర్వు వద్ద గ్రామాభివృద్ధి కేంద్రం ప్రక్కన ఇందుకుగాను శిబిరం ఏర్పాటు చేయబడినది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 15 వేల రూపాయలు మంజూరు చేసినది.

పార్లమెంట్ సభ్యులు వారంరోజుల పాటు గుడారాల్లో బసచేసి శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యవసాయం, నీటివనరులు, సహకారం, గ్రామీణాభివృద్ధి, సాంఘిక విద్య, ప్రజారోగ్యం వంటి గ్రామీణసమస్యలనుగూర్చి వీరు చర్చిస్తారు.

ప్రజల పెట్టుబడితో కార్పొరేషన్ స్థాపన

సింగపూర్ శాసన సభలో బిల్లు ఆమోదం

సింగపూర్, జనవరి 22

ప్రజల పెట్టుబడితో ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పటానికి సంబంధించిన ఒక బిల్లును సింగపూర్ శాసనసభ నేడు ఆమోదించినది.

10 మిలియన్‌ల డాలర్ల పెట్టుబడితో నెలకొల్పబడుతున్న ఈ కార్పొరేషన్ పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం వహించే అవకాశం కల్పించటానికి సంకల్పించుకొన్నది.

ఒట్టావాలో రాజ్యసభ ఉపాధ్యక్షుడు

ఒట్టావా, జనవరి 22

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావుగారు, మద్రాస్ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ శ్రీ వి. కృష్ణారావుగారు నేడు ఒట్టావా చేరుకున్నారు. వీరిద్దరు కామన్సుసభ స్పీకర్, రోలాండ్ మిచినర్‌తోను, సెనేట్ స్పీకర్ మార్కుడ్రోయిన్‌తోను సంప్రదింపులు జరుపుతారు.

ఆఫ్రికన్ ప్రతినిధుల సభ్యత్వం రద్దు

దక్షిణాఫ్రికా పార్లమెంట్‌లో గవర్నర్ జనరల్ ప్రకటన

కేప్‌టౌన్, జనవరి 22

దక్షిణ ఆఫ్రికా పార్లమెంట్‌లో ఆఫ్రికన్లకు ప్రాతినిధ్యం వహించే తెల్లవారి సభ్యత్వం రద్దుచేయటానికిగాను శాసనం చేయబడగలదని గవర్నర్ జనరల్ డాక్టర్ ఎర్నెస్టు జెన్సెన్ నేడు పార్లమెంట్ కొత్త సమావేశాలను ప్రారంభించిన సందర్భంలో వెల్లడించారు.

ఆఫ్రికన్ ప్రజల సమస్యలకు సంబంధించి ఆఫ్రికన్ ప్రాంతాలలోని అధికారులు సరాసరి ప్రభుత్వంతో లావాదేవీలు జరిపేటట్టు కొత్త పద్ధతి ప్రవేశపెట్టబడగలదని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వం తలపెట్టిన శాసనంవల్ల ఆసెంబ్లీలో ముగ్గురు ఆఫ్రికన్ ప్రతినిధుల సభ్యత్వం, సెనేట్‌లోని నలుగురు ప్రతినిధుల సభ్యత్వం రద్దు అవుతుంది.

ప్రత్యేక పథకాలకు గుప్త దానాలు

ప్లానింగ్ కమిషన్‌కు ఇంకా వస్తూనే ఉన్నట్లు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 23

కొన్ని ప్రత్యేక పథకాలను అమలు పరచటానికి దేశం మొత్తంమీద వచ్చిన విరాళాలు, ప్రజలు చేసిన శ్రమదానం కాక ప్లానింగ్ కమిషన్‌కు ధనరూపమైన విరాళాలు ఇంకా వస్తూనే ఉన్నాయి.

1958 మార్చినుంచి డిసెంబర్ 31 వరకు 2,265,87 రూపాయిలు ప్లానింగ్ కమిషన్‌కు చేరినట్టు, ఆ పైకం చాలవరకు గుప్తదానంగా లభించినట్టు నేడొక అధికార ప్రకటన వెలువడినది.

నాలుగు వేల సంవత్సరాలనాటి సంస్కృతి

మధ్య సౌరాష్ట్రం త్రవ్వకాలలో బైటపడిన వైనం

రాజకోట, జనవరి 22

మధ్య సౌరాష్ట్రంలోని గోండల్ జిల్లా దగ్గర భదార్‌నది రెండువైపులా సాగించిన త్రవ్వకం పనుల మూలకంగా నాల్గువేల సంవత్సరాల క్రిందట ఆప్రాంతంలో నివసించిన ప్రజల జీవితాన్ని గురించి, సంస్కృతిని గురించి అనేక కొత్త విషయాలు బయటపడే అవకాశం ఉన్నది. ఈ త్రవ్వకాలు హరప్పన్ గ్రామమైన శ్రీనాథ్‌ఘడ్‌లో జరుగుతున్నవి. ఈ గ్రామంలోని ఒకమంటి దిబ్బను గత సంవత్సరం త్రవ్వగా రక్షణకు గాను పెద్దరాతి బండలతో నిర్మించిన పురాతనమైన గోడ కనిపించింది. హరప్ప సంస్కృతి నాటి కుండలు, చాట్లు, పూజాలు మొదలైనవి అనేకం కనిపించాయి. అవి చాలా అందంగా ఉన్నాయి. వాటి మీద అనేక రకాల చిత్రాలు ఉన్నాయి.

స్వర్గీయ జె. సి. ఘోష్‌కు ప్లానింగ్ కమిషన్ సభ్యుల జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 22

ప్లానింగ్ కమిషన్ సభ్యులు, కమిషన్ కార్యాలయానికి సంబంధించిన అధికారులు, ఉద్యోగులు నేటిఉదయం ఒక సభజరిపి స్వర్గీయ జె.సి. ఘోష్‌కు జోహార్లు సమర్పించారు.

సంపాదక లేఖలు

చలానా ఫారాల సప్లయి

అయ్యా!

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో, ప్రభుత్వ విధానాలలో మంచి సంస్కరణలు జరుగకపోయినా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల ఏకీకరణ పేరుతో ఎక్కడ ఎక్కువ చెడువుంటే దానిని రెండో ప్రాంతంలో అమలు జరపబూనుకొనడం విచారకరమైన విషయం.

హైదరాబాదులో లోగడ సేల్సు టాక్సు చెల్లించే వారికి వారు ఎంత పన్ను చెల్లించాలో అంతనూ, చెలానాలు వాయిదాలయితే 12 చలానాలలోను, ఒకే వాయిదా అయితే ఒకే చలానాలోను వ్రాసిపంపేవారు. దాని వల్ల పన్ను చెల్లించే వారికి కొంత వీలుగా వుండేది. గత సంవత్సరం నుండి కొత్త పద్ధతి అనే పేరుతో చలానాలు సేల్సు టాక్సు ఆఫీసు నుండి పంపడం మానివేశారు. పోనీ ప్రతిసారి వెళ్ళినపుడు హైదరాబాదు స్టేట్ బ్యాంక్‌లో చలానాలు దొరుకుతాయాఅంటే అదీలేదు. ఎవరో కొద్ది మంది వలుకుబడిగల పెద్దలు మళ్ళీ దొరుకుతాయోలేదోనని ఒకేసారి అచలానా ఫారాలు నిల్వ చేసుకోడం వల్లనో లేక అమ్ముకొని బ్రతకాలనే దుర్బుద్ధితోవున్నవారికుయత్నాల వల్లనోగాని సుమారు 2 నెలల నుండి చలానా ఫారాలు సప్లయి లేదని, ఒక్కొక్క ఫారంకు అర్థణా వసూలు చేస్తున్నారు. సేల్సుటాక్స్‌కట్టే వారు అణాన్నర చెల్లించిచలానాఫారాలు తీసుకోవాల్సి వస్తోంది. అది కూడా చిల్లరలేదని, మళ్ళీరమ్మనీ లెవరింపులు. పన్నులు భారంతో బాధపడే చిన్న వ్యాపారస్తులు యిలాంటి అవకతవకల వల్ల మరింత యిబ్బందులకులోను కావల్సివస్తోంది. వారికి గుమాస్తాలు వుండనందునశామే చలానాన్రాయించి టాక్సుకట్టడానికి పోవల్సి వచ్చినపుడు యీరకమైన యిబ్బందులవల్ల చాలా చిక్కులకు లోనవుతున్నారు. కనుక వచ్చే సంవత్సరం నుండి సేల్సుటాక్సు డిపార్టుమెంటు వారే చలానాలుపూర్తి చేసి పన్ను చెల్లించేవారికి ఒకేసారి పంపేలాగ, ఉలోగా వెంటనే స్టేట్ బ్యాంకులో ఉచితంగా చలానా ఫారాలు సప్లయిచేసేలాగ తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

అట్లూరి పూర్ణచంద్రరావు
హైదరాబాదు

'బ్రహ్మాండమైన' నాగార్జున సాగర్ ప్రాజెక్టు

జకోస్లావేకియా కౌన్సిల్ జనరల్ ప్రశంస

హైదరాబాద్, జనవరి 23

జకోస్లావేకియా కౌన్సిల్ జనరల్ జాన్ సుచానెక్ నాగార్జునసాగర్ ప్రాజెక్టును వేనోళ్ళ పొగిడారు.

జాన్ సుచానెక్ జనవరి 21 వ తేదీన నవరిపారంగా డామ్‌ను వీక్షించి ఇంత బ్రహ్మాండమైన ప్రాజెక్టును నిర్మిస్తున్నందుకు ఆశ్చర్యం వెలిబుచ్చారు. డామ్‌వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పొలాలకు నీటి సౌకర్యాలు హెచ్చుతవని అన్నారు. కార్మికులు, టెక్నిషియన్లు కలిసి కట్టుగా పనిచేస్తున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. కొండలమధ్య ఒక సన్నని ఇరుకులోవలో డామ్ నిర్మించడం ఎంతైనా బాగా ఉన్నదని అన్నారు. చుట్టుప్రక్కల ఉన్న మనోహరమైన లోయ ఆయనకు ఎంతైనా ఆనందం కలుగజేసింది.

సుచానెక్, వారి పరివారమూ నాగార్జున కొండమీదికి వెళ్ళి చిత్రవస్తు ప్రదర్శనశాలను, త్రవ్వక పనులు జరుగుతున్న స్థలాలను, స్నానఘట్టాల, విశ్వవిద్యాలయ స్థలాన్ని చాలాసేపు వీక్షించారు.

ప్రభుత్వ కార్యదర్శివద్దకు ఉద్యోగుల రాయబారం

హైదరాబాద్, జనవరి 23

విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, పి.డబ్ల్యు.డి. వర్క్‌షాపు ఉద్యోగుల ఆరు రూపాయిల హెచ్చు కరువుభత్యమూ, ఆరు రూపాయల నగర అలవెన్సు బకాయీ పడిన సందర్భాన ఎన్. జీ. ఓ. ల కేంద్ర యూనియన్ రాయబారవర్గ మొకటి, శ్రీ గోవిందరాజ పిళ్ళే నాయకత్వాన పి. డబ్ల్యు. డి. కార్యదర్శిని కలుసుకొని మాట్లాడారు. కార్యదర్శి రాయబార వర్గంవారు చెప్పినదానిని సావధానంగా విని తగిన చర్య తీసుకుంటానని హామీ యిచ్చారు.

ఎ.పి.సి.సి. కార్యాలయం

హైదరాబాద్, జనవరి 23

రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి సభ్యత్వపు జాబితాలు మొదలైన వాటిని పుచ్చుకోడానికిగాను ఏ.పి.సి.సి. కార్యాలయాన్ని జనవరి 25వ తేదీన తెరచి ఉంచుతారు.

పాకిస్తాన్‌లో రాకెట్ స్థావరం నిర్మాణం

వార్తలు సత్యాబద్ధమని అమెరికా రక్షణ శాఖ ప్రకటన

వాషింగ్‌టన్, జనవరి 23

పాకిస్తాన్ వాయువ్య భాగంలో అమెరికా ఖండాంతర రాకెట్ స్థావరాన్ని నిర్మిస్తున్నదని లండన్ పత్రికలలో వచ్చిన వార్తలు సత్యాబద్ధమని రక్షణ శాఖ నేడు ప్రకటించినది.

ప్రస్తుతం అక్కడ నిర్మింపబడుచున్న స్థావరం ప్రపంచం మొత్తం మీద రాకపోకల సౌకర్యాలను అభివృద్ధి చేయటానికి ఉద్దేశింపబడిన కార్యక్రమంలో ఒక భాగం మాత్రమేనని రక్షణ శాఖ స్పష్టం చేసినది.

బర్తరఫ్ చేయబడిన అరబ్ రిపబ్లిక్ ఉద్యోగి

ఇరాక్ పారిపోయినాడట

బీరుట్, జనవరి 22

ఐక్య అరబ్ రిపబ్లిక్ సైన్యంలో ఒక ఉన్నత హోదానుంచి బర్తరఫ్ చేయబడిన లెఫ్టినెంట్-జనరల్ ఆఫీస్ బిర్జ్ ఇరాక్ పారిపోయినట్లు లెబనీస్ వార్తాపత్రికలు వ్రాశాయి.

సిరియాతో సన్నిహిత సంబంధమున్న లెబనీస్ రాజకీయ నాయకులు ఆ వార్త నిజమేనని అన్నారు.

కలకత్తాలో నేతాజీ జయంతి

కలకత్తా, జనవరి 23

నేతాజీ 63వ జన్మదినం సందర్భంగా కలకత్తాలోని నేతాజీ భవనంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనంలో అనేక ఇతర వస్తువులతోపాటు 1941లో బ్రిటిష్ అధికారులకు సంభ్రమాశ్చర్యాలను కల్గించే విధంగా భారతదేశాన్నుంచి నేతాజీ తప్పించుకొని పోయినప్పుడు తమ ఇంటినుంచి, గోమోహ్ వరకు ప్రయాణం చేసి వెళ్ళిన కారు కూడా చేర్చబడినది.

ఈ రోజు ఉత్సవాన్ని కలకత్తాపట్టణం, పారిశ్రామిక ప్రాంతాలు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నాయి.

బెంగాల్ లోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వకార్యాలయాలన్నీ ఈ రోజున మూసివేయబడినవి. స్కూళ్ళు, కళాశాలలు, ఇతర సంస్థలు కూడా మూసివేయబడినవి.

ఉత్సవాలు ప్రభాత భేరీలతో ప్రారంభమైనవి. వేలాదిమంది విద్యార్థులు తెల్లని డ్రెస్సు దుస్తులు ధరించి నేతాజీకి ప్రియమైన గేయాలను పాడుతూ పుర వీధుల వెంట వెళ్ళారు. అనేకచోట్ల జండావందనాలు జరిగినవి. అమర వీరుల సమాధులపై పుష్పగుచ్ఛాలుంచబడినవి అనేక గృహాలు జండాలతో, పతాకాలతో అలంకరించ బడినవి.

నేతాజీ జననం పొందినవేళ (మధ్యాహ్నం 12-15 గంటల)కు పట్టణంలోని అన్ని ప్రాంతాలలోను శంఖధ్వనులు పూరించిన ధ్వనులు వినిపించాయి. ఆస్పత్రులలో రోగులకు, ప్రత్యేకించి బాలబాలికలకు మిఠాయిలు, పూవులు ఇవ్వబడినవి.

పశ్చిమ బెంగాల్ పి.సి.సి ఆదేశంపై రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీలు కూడా ఇలాటి కార్యక్రమాలే ఏర్పాటు చేసినవి. మునిసిపల్ భవనంలో డిప్యూటీ మేయర్ శ్రీ కె. సి. బాసు జండావందనం చేశారు.

వ్యవసాయ మంత్రుల సమావేశం

ఫిబ్రవరి ఆరవ తేదీన న్యూఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 22

వివిధ రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ఇక్కడ ఫిబ్రవరి నెల 6,7 తేదీలలో సమావేశ మౌతారు.

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ దానిని ప్రారంభిస్తారు. సమావేశం ఇటీవల జరిగిన రాబీ పంట ప్రచారాన్ని సమీక్షిస్తుంది. ఖరీఫ్ పంట ప్రచారాన్ని విజయవంతం చేయటానికి గైకొనదగిన చర్యలను గూర్చి కూడా సమావేశం చర్చిస్తుంది.

ఆదిలాబాద్‌లో పౌర వారోత్సవాలు

ఆదిలాబాద్, జనవరి 23

ఆదిలాబాద్ పట్టణ మునిసిపాలిటీవారు రిపబ్లిక్ దినసందర్భాన జనవరి 20 వ తేదీన పౌర వారోత్సవాలు ప్రారంభించారు. పారిశుద్ధ్యము, వీధులకు పేర్లు పెట్టడమూ, ఇళ్లు లేనివారికి నివేశన స్థలాలు పంచడమూ ఈ కార్యక్రమంలో అంతర్భాగంగా ఉన్నాయి.

సంక్షిప్త వార్తలు

ఒట్టావా, జనవరి 23

ఇండియానుంచి వచ్చిన శాసనసభ్యుల ప్రతినిధివర్గంవారు కామన్సుసభ కార్యక్రమాలను తిలకించటానికి కామన్సు గ్యాలరీలలోప్రవేశించినప్పుడు కామన్సు సభా సభ్యులు మిన్నుముట్టేటట్టు హర్షధ్వనాలు చేసారు.

ప్రధానమంత్రి శ్రీ డైఫన్ బేకర్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పియార్సన్ రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి రావుకు, మద్రాసు శాసనసభ స్పీకర్ శ్రీ యు.కృష్ణారావుకు స్వాగతం చెప్పారు.

* * *

అక్రా, జనవరి 23

ఘనా ప్రధాని డాక్టర్ కామే ఎన్‌క్రూమా, మరికొందరినిహత్య చేయటానికి కుట్ర జరిగినదన్న ఆరోపణలను గురించి రేపటి నుంచి బహిరంగ విచారణ జరగగలదని రక్షణ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించినది.

* * *

కాన్‌బెరా, జనవరి 23

రెండు కోట్ల రుపాయల కామన్వెల్తు ఋణం కొరకు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి విచారాలను స్వీకరించటం జరుగుతుందని ఆస్ట్రేలియా ఖజానా శాఖాధిపతి శ్రీ హెరాల్డ్ హెల్ట్ నేడు ప్రకటించారు.

* * *

హవానా, జనవరి 23

యుద్ధ నేరాల విచారణ జరుగుతున్న కోర్టు ముందు ఒక మాజీ అధ్యక్షుడు బాటిస్టా అనుయాయుల గుంపు ఒకటి చేరి కోర్టుపై దాడిచేయటానికి ప్రయత్నించగా, క్యూబా విప్లవ ప్రభుత్వానికి చెందిన రక్షక భటులు వారి తలల మీదుగా కాల్పులు జరిపారు.

* * *

ఆల్జియర్స్, జనవరి 23

యుద్ధ విరమణ ఒడంబడిక జరుగుతుందన్న ఆశ అడుగంటటంతో ఆల్జీరియా విప్లవ వీరులకు, ఫ్రెంచి దళాలకు మధ్య జరుగుతున్న పోరాటం ఈ వారం ఉధృత రూపం ధరించినది.

గడచిన రెండు వారాలలో 1500 మంది విప్లవకారులు మరణించటమో లేక పట్టుబడటమో జరిగిందని ఫ్రెంచి అధికారులు ప్రకటించారు.

రిచ్‌మండ్, (వర్జీనియా), జనవరి 23

వచ్చేనెల నలుగురు నీగ్రో విద్యార్థులను చేర్చుకోవలసిందిగా ఫెడరల్ అప్పీలు కోర్టు నేడు ఆర్లింగ్‌టన్‌లోగల ఒక పాఠశాల అధికారులను ఆదేశించినది.

రూర్కెలా, జనవరి 23

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలో నిన్న మొదటి బ్లాస్ట్ ఫర్నేస్‌కు ప్రారంభోత్సవం చేయటానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రత్యేక రైలులో ఫిబ్రవరి 8 వ తేదీన ఇక్కడకు చేరుకొంటారు.

కర్నూలులో పొదుపు పక్షం

కర్నూలు, జనవరి 23

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ పక్షోత్సవ సందర్భంగా, జనవరి 20వ తేదీన కర్నూలులో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. ఊరేగింపు కొండారెడ్డి బురుజు దగ్గర నుండి బయలుదేరి పురవీధులగుండా వెళ్ళింది. నేషనల్ సేవింగ్ పోస్టర్లు, రంగు కాగితాలు, మామిడాకులు, కొబ్బరిమట్టలు వీటితో అందంగా అలంకరింపబడిన 10 లారీలు, పోలీస్ బ్యాండు వెంటరాగా, పా

శ్రీ తెన్నేటి విశ్వనాథం

హైదరాబాద్, జనవరి 24

కంపెనీ లా కమిషన్ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు జనవరి 26వ తేదీన విమానంలో ఢిల్లీ నుంచి నగరానికి వస్తున్నారు. జనవరి 29న వారు విమానంలో బొంబాయి వెడతారు.

ఉచితము

పాలసుగంధి లేహ్యం

ఇది రక్త శుద్ధి చేయు అనేక మూలికలతో తయారు చేసితిమి సవామేహ పొడలు, కొరుకు పుండ్లు, యితర చర్మరోగములు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, తీట, జిల, మలబద్ధకము, కాళ్ల చేతులు తిమ్మెర్లు, జీర్ణించిన సుఖవ్యాధులు, రక్త సంబంధమగు వ్యాధులను వారించి రక్తశుద్ధి చేయుటలో ప్రశస్తమైనది. 20 తులముల డబ్బీ:- 2-0-0

కోరినవారికి 1959 సంవత్సరపు పంచరంగుల క్యాలెండరు ఉచితము.

వివరములకు:

యన్. వి. శాస్త్రి అండ్ సన్స్

ముప్పవరం, నెల్లూరు జిల్లా.

నేడే చూడండి !

2-30, 6-00, 9-30 గంటలకు

సంగీతా వారి

ఇంటి గుట్టు

ఎస్. టి. రామారావు, సావిత్రి

కృష్ణా

గుల్జార్ హౌస్, ఫోన్: 5555

"ప్రెసిడెంట్ వెజిటబుల్ హెయిర్ ఆయిల్, ప్రెసిడెంట్ స్నో, ప్రెసిడెంట్ టాల్కం

పౌడర్లు ఇతర వాటన్నిటికంటె శ్రేష్ఠమైనవని నేను ఉపయోగించి తెలుసుకున్నాను" అని ప్రసిద్ధ సినీ తార పద్మిని చెప్పుచున్నది.

—తయారు చేయువారు: —

రథోడ్ ట్రేడింగ్ కంపెనీ, మద్రాసు-1

అ. భా. పా. ప్రదర్శనంలో మా 24,25 నెంబరు స్టాలు వద్ద ప్రెసిడెంట్ వస్తువులను కోరే వారికి ఒక ఆకర్షణీయమైన క్యాలెండరు ఉచితం.

కోరింత దగ్గుతో బాధపడే పిల్లల తలిదండ్రులకు ఒక శుభవార్త.

ఈ భయంకర దగ్గువల్ల బాధపడుతూ ఎంత మాత్రంకూడా పాలను హరాయించుకోలేకున్న పిల్లయితే మా "లంభా" మందును వాడితే 4 రోజులలో గుణమిస్తుంది. 15 రోజులలో పూర్తిగా నయమవుతుంది. మందు ఖరీదు రు. 10. రాజవైద్య,పండిట్ మనోహర్ లాల్ మిశ్రా, పిచ్చి ఆసుపత్రి, ఖాన్ మైదాన్ ఖాన్, హైదరాబాద్.

నేడే చూడండి! నంది పిక్చర్స్ వారి నేడే చూడండి!!

శ్రీ కృష్ణ గారడి

కమల్—హైదరాబాద్

వేలం అమ్మకం

1946-48 మోడల్స్ చెవర్లెట్, పోర్డు సరిక్రొత్త విడిభాగాలు 1959 జనవరి 27 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు ముషీరాబాద్‌లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, స్టోర్సు విభాగంలో వేలం వేయబడును. దిగువ పేర్కొనా మాతో సంప్రతించండి:

జె. మూసా అండ్ సన్స్

అక్షనర్స్

దిబాన్ దేవిడి, హైదరాబాద్-2

(Khan & Sons) ఫోన్: 5111

ప్రస్తుత ధరలు

గ్యాలన్ 1 కి

పెట్రోల్ రు. 3-12 న.పై. డీసెల్ ఆయిల్ రు. 1-57 న.పై.

ఎరమంజిల్ సింధీ

ప్రెసిడెంట్

హైద్రాబాదు - సికింద్రాబాదు పెట్రోల్ డీలర్స్ ఎసోసియేషన్

నక్షత్ర ఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

జనవరి 25-1-1959 నుంచి జనవరి 31-1-1959 వరకు

ధరలు:- వెండి, బంగారాలు తేజి ప్రత్తినూలు ధర పెరుగును. నూనెలు, వేరుశెనగ పప్పు 27 వరకు తేజి. 28 నుంచి నిలకడగా ఉండును. ధాన్యాలు అపరాలు నిలకడగా ఉండును.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈ వారం మీకు యోగవంతంగా ఉంటుంది. అయితే ప్రతి అడుగునూ మిమ్మల్ని మీరు నమ్మలేకుండా అనుమానాలు పడుతూ ఉంటారు. ఒక హోదాలో ఉన్న పెద్దలు మీకు సహాయం చేస్తారు. స్థిరాస్తిని అభివృద్ధి చేయగలుగుతారు. కోర్టు కచ్చేరీ పనులు నెరవేరుతవి. కుటుంబంలో ఆరోగ్యం బాగుండదు. డబ్బుకు ఇబ్బందిఉండదు. ఖర్చులు ఎక్కువ. భార్యావర్గపు బంధువులతో ముఖ్యమైన సమస్యలు తీర్మానం చేస్తారు. కొద్ది ఆలస్యానికి ఆందోళన పడవద్దు. ధైర్యఉత్సాహాలని నిలకడగా ఉంచుకోండి. గౌరవ మర్యాదలకు లోటుండదు. వృత్తి వ్యాపారాలలో మార్పు ప్రయత్నాలు అనుకూలించును. ఉద్యోగం మామూలుగా జరిగిపోతుంది. 25 నుంచి 28 తిప్పట, ధనవ్యయం, వివాదాలు, అధైర్యం, 29, 30, 31 పుణ్యాకార్యాలు, ప్రయాణాలు, శుభవార్తలు, విజయం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2)

ఈ వారం మీ ప్రయత్నాలు కార్యరూపానికి వస్తాయి. డబ్బు లావాదేవీలు ఎవరితోను పెట్టుకోవద్దు ఇతరులకు హామీలు, సాక్ష్యానికి పోవడంవంటి పనులకు దూరంగా ఉండండి. బంధువర్గంతో విరోధం వచ్చే అవకాశాలున్నవి. స్థిరాస్తివ్యవహారాలు చికాకు కలిగించును. డబ్బు రాబడి, ఖర్చులు సమానంగా ఉంటాయి. సంతానం మీద విసుగుపడతారు. కుటుంబంలో మీ మాట చెల్లదు. ప్రయాణాలు సాగవు. మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండండి. గొప్పవారి దర్శనం చేస్తారు. మీకు అప్తుబుగా నటించే వారు మీకు నిందలు తెచ్చి పెట్టే ప్రయత్నాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో నూతన మార్పులు వచ్చును. ఉద్యోగంలో విసుగుదల పడతారు. 25, 26 సర్దోష్టి, ధన లాభం, శుభవార్తలు, 27 నుంచి 30 అనుమానాలు వివాదాలు, బద్ధకం 31 కార్యజయం, సంతోషం.

మిధునం

(మృగశిర 3, 4ఆరుద్ర,పునర్వసు 1,2,3)

ఈవారంలో మీకు శాంతి ఉండదు. మీరుచేసే ప్రయత్నాలకు ఆటంకాలు కల్గుతూఉంటాయి.ఎంతధైర్యంతో ముందుకు పోదామనుకున్నా ఒక అడుగు వెనక్కి జరుగుతూనే ఉంటుంది. డబ్బు చిక్కులు ఎక్కువగా ఉంటాయి. ఖర్చులు తగ్గించలేరు. ఒక్కొక్కప్పుడు గౌరవానికి భంగం కల్గుతుందనే అనుమానాలు వస్తాయి. ఇతరుల తగాయిదాలలోకి మీరు తల దూర్చవద్దు. స్థిరాస్తి విషయాలలో కొత్త సమస్యలు వచ్చిపడడం వల్ల అశాంతి కల్గుతుంది. పిల్లల వ్యవహారాలు సంతోషంగా ఉంటాయి. స్పెక్యులేషన్ లాభించదు. వృత్తి వ్యాపారాలు శ్రమ కల్గించును. ఉద్యోగంలో ఇబ్బందులు రావచ్చు. 25, 26 త్రిప్పట, ధన నష్టం, నిష్ఠూర్యాలు, 27, 28 సంతోషం, పెద్దల దర్శనం, కార్యసాధన, 29, 30, 31 పిల్లల అనారోగ్యం, ప్రయాణాలు, బంధు మిత్రులతో వివాదాలు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీరు కొంత శరీర శ్రమపడినా అందుకు తగిన శుభ ఫలితాలు పొందుతారు ఇతరుల వ్యవహారాలలో మధ్యన జోక్యం జరిపి గౌరవం సంపాదిస్తారు. సంఘ వ్యవహారాలలో మంచిస్థానం లభిస్తుంది కుటుంబంలోవారు సంతోషించడానికి డబ్బు ఖర్చు చేస్తారు. రాబడికి లోటుండదు. కోర్టు కచ్చేరీ పనులలో అనుకూలత ఉంటుంది. దైవచింతనవృద్ధి అవుతుంది. మీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి. శక్తికి మించిన పనులుపైన పెట్టుకోవద్దు. వృత్తి వ్యాపారాలు పెంపుదలగా ఉండును. ఉద్యోగం లాభిస్తుంది 25, 26 సర్దోష్టి, ధనప్రాప్తి, సంతోషం, 27, 28 వైరాగ్యం, అనారోగ్యం, డబ్బు ఖర్చు, 29, 30 శుభవార్తలు, కార్యజయం, 31 బంధువిరోధం, అశాంతి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఈ వారంలో కొన్ని పనులు స్వశక్తితో సాధిస్తారు. మీకు మనుష్య సహాయం లభిస్తుంది. తీరుబడి ఉండదు. శ్రమ ఎక్కువ. కుటుంబ వాతావరణ అనుకూలంగా ఉంటుంది. సంఘ కార్యాలలో గౌరవమర్యాదలు పెరుగుతవి కోర్టు వ్యవహారాలలో పట్టుదలతోసంతంటాలు పడతారు. అధికార్ల దర్శనం చేస్తారు. డబ్బు చిక్కులుండవు. ఖర్చులు పెరుగుతవి. స్థిరాస్తి, విలువగలవస్తువులు కొంటారు. పుణ్యశుభ కార్యాలు నెరవేరుతవి. సంతాన ఆరోగ్యంబాగుండదు వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉంటుంది. ఉద్యోగంలో అనుకూలంగా ఉంటుంది. 25,26 ప్రయాణాలు, దుర్వ్యయం, బద్ధకం. 27,28 అధికార్ల దర్శనం పుణ్యాకార్యాలు, సంతోషం, 29,30 చికాకులు, అశాంతి, 31 శుభవార్తలు.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

ఈ వారం మీకు అనుకూలత తక్కువ. మీ ప్రయత్న లోపముండదు. కాని ప్రతి పనికి ఆటంకాలు రావడం, ఆలస్యం కావడం జరుగుతూ ఉంటుంది. ఇది కాకుండా ఇతరుల బాధ్యతలు పైన వేసుకొని దండుగలు పడతారు. బంధువర్గంలో అనారోగ్య కారణంగా శాంతి ఉండదు. నిందలు నిష్ఠూర్యాలు రాకుండా జాగ్రత్త పడండి. వాహనాలు, గృహాలు వల్ల నష్టం రావచ్చును. విద్యార్థులకు ఆటంకాలు కల్గుతూ ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో విశ్రాంతి ఉండదు. లాభంతక్కువ. ఉద్యోగంలో అసంతృప్తి పెరుగుతుంది 25,26 వినోదకాలక్షేపం, ఉత్సాహం, కార్యజయం, 27,28 వృథాత్రిప్పట, ద్రవ్యనష్టం, 29,30 పరోపకారం, శుభవార్తలు. 31 ప్రయాణాలు. అశాంతి.

తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1, 2, 3)

ఈవారం మీకు ఉత్సాహంగా ఉన్నా విశ్రాంతి ఉండదు. డబ్బురాబడి చెప్పుకోదగినదిగా లేకపోయినా ఖర్చులు మాత్రం మామూలు గానే ఉంటాయి. ప్రయాణాలవల్ల బడలిక ఒకప్పుడు అనారోగ్యం కూడా చేయవచ్చు స్థిరాస్తి వల్ల డబ్బు ఖర్చు అవుతుంది బంధులవల్ల నిష్ఠూర్యాలు వచ్చును. అధికార్లవల్ల ప్రోత్సాహకరమైన వార్తలు వింటారు. నూతన విషయాలు తెలుసుకుంటారు. ఇతరులకు ఉపకారం చేయబోయి కష్టాలు తెచ్చుకుంటారు. వృత్తి వ్యాపారాలలో మంచి అభివృద్ధి కల్గుతుంది. ఉద్యోగంలో ఉత్సాహం పెరుగుతుంది. 25 నుంచి 28 గొప్పవారి సహవాసం, సంతోషం, ధనలాభం, 29,30 శరీరశ్రమ, దండుగ ఖర్చులు, 31 గౌరవం, శుభ వార్తలు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో సాటివారిలో గౌరవం పెరుగుతుంది. అధికార్ల వల్ల మెప్పు పొందుతారు. కొన్ని మొండిపనులు సాధించ కల్గుతారు. ధైర్య సాహసాలు పెరుగును. మీరు పది మందికి సహాయం చేస్తారు. ఇటువంటి సందర్భాలలో మిమ్మల్ని మీరు మరచి పోతారు. కుటుంబ విషయాలలో కొంత అశాంతి కల్గుతుంది. దూరబంధువుల నుండి శుభ వార్తలు వచ్చును. స్థిరాస్తి అభివృద్ధికి కాలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగంలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు. 25,26 వివాదాలు. ప్రయాణాలు, డబ్బు నష్టం, 27 నుంచి 30 కార్యసాధన, ధన ప్రాప్తి, అధికార్ల దర్శనం, 31 వస్తునష్టం, బద్ధకం, అశాంతి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఇది మీకు విజయవంతమైన కాలమే కాని విశ్రాంతి ఉండదు. మీరు మీపనులయందు విశేషంగా జవాబుదారీ వహించడం వల్ల అందరు మిమ్మల్ని మెచ్చుకుంటారు. పది మందిలో పలుకుబడి పెరుగుతుంది. నూతన విశేషాలు తెలుసు

(మిగతా 4 వ పేజీలో)

మికోయాన్ మాస్కో చేరిక

మాస్కో, జనవరి 23

సోవియట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ తన అమెరికా పర్యటనను గిం చు కొ ని నేడిక్కడకు చేరుకున్నారు.

భారత దేశం నుంచి అల్లం, ఏలకుల ఎగుమతుల పెంపుదలకు చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 21

1958వ సంవత్సరం మొదటి పది నెలలలోనూ ఏలకుల ఎగుమతి వల్ల భారతదేశానికి 2.87 కోట్ల రూపాయలు లభించాయి. 1957 వ సంవత్సరం మొత్తానికి ఏలకుల ఎగుమతి వల్ల లభించిన మొత్తం 2.5 కోట్ల రూపాయలు

భారత దేశంనుంచి ఏలకులు సౌదీ అరేబియా, స్వీడెన్, కువాయిట్, బాహ్రీన్ దీవులు, సోవియట్ యూనియన్, మరో 59 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

1958 మొదటి పది నెలలలోనూ అల్లం ఎగుమతుల వల్ల 47.8 లక్షల రూపాయలు లభించాయి. 1957వ సంవత్సరం మొత్తానికి అల్లం ఎగుమతుల వల్ల లభించిన మొత్తం 1.19 కోట్ల రూపాయలు. ఏడెన్, బాహ్రీన్ దీవులు, సౌదీ అరేబియా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్సులతో సహా 60 దేశాలు భారత దేశం నుంచి అల్లాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి.

అల్లం, ఏలకుల ఎగుమతులను పెంపొందించడానికి అనేక చర్యలు తీసుకున్నారు. ఏలకుల నాణ్యం కంట్రోలుకు ఒక స్వచ్ఛంద పథకాన్ని అమలు పరచడానికీ, ఎగుమతుల పెంపుదల చర్యలను సూచించడానికీ రిజిస్టరు చేయబడిన ఎగుమతి వ్యాపారుల సంఘం నెలకొల్పబడుతున్నది. దీని ప్రధాన కార్యాలయం మద్రాసు నగరంలో వుంటుంది. అల్లం ఎగుమతుల విషయంలో కూడా అట్టి సంఘం నెలకొల్పబడుతున్నది.

అల్లం, ఏలకులతోసహా అన్ని సుగంధ వస్తువులకూ ఒక ఎగుమతుల పెంపుదల మండలిని ఏర్పరచే విషయం భారత ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ప్రస్తుతానికి ఈ వస్తువుల ఎగుమతుల పెంపుదల వ్యవహారాలను కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎగుమతుల పెంపుదల డైరెక్టరు కార్యాలయం మద్రాసులోని తమ బ్రాంచి కార్యాలయం ద్వారా నిర్వహిస్తుంది.

సుంకాల, ఎగుమతి విషయంలో యితర దేశాల పోటీ పెరుగుతున్నందువల్లా, దిగుమతి చేసుకుంటున్న దేశాలు కృత్రిమ పద్ధతిలో తయారైనవలకులను యితర ప్రత్యామ్నాయ వస్తువులను వాడుకుంటున్నందునా పెద్ద సమస్యలు ఉత్పన్నమైనాయి. అల్లం విషయంలో దేశంలోని మిగులు పంట, పెంచు మొత్తాలను దిగుమతి చేసుకునే దేశాలలో దిగుమతి నిబంధనల అమలు. యితర దేశాల పోటీల ఫలితంగా భారత దేశపు అల్లం ఎగుమతులు తగ్గుతున్నాయి.

ఏలకుల పంట అభివృద్ధికి, మేలురకం విత్తనాల సేకరణకూ మైసూరు, కేరళలో రెండుపథకాలు మంజూరు చేశారు ఏలకులు, వాటి ఉత్పత్తుల నూతన వినియోగాలను గురించి పరిశోధనలు సాగుతున్నాయి.

అల్లం యొక్క నాణ్యాన్ని పెంపొందించడానికి అస్సాం, ఉత్తర ప్రదేశ్ కేరళలలో నూడు పథకాలు మంజూరైనాయి. పరిశోధనలు కూడా సాగుతున్నాయి. అమెరికన్ సుగంధ వస్తువుల వర్తకుల సంఘం సహకారంతో సుగంధ ద్రవ్యాలకు అమెరికాలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విదేశాలలోని భారతదేశ వాణిజ్య ప్రతినిధులు ఈ వస్తువులకు మార్కెటు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.

కామారెడ్డి వద్ద లారీ ప్రమాదం

కామారెడ్డి, జనవరి 23

ఈ నెల 21 వ తేదీన కామారెడ్డి తాలూకాలోని పెద్దగిర్నివద్ద వరాళ్ళ అనే గ్రామం నుంచి వస్తున్న ఒక లారీ నాలుగు బళ్ళను గుద్దేసిన ఫలితంగా ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతను ప్రస్తుతం ప్రమాద స్థితిలో ఉన్నాడు.

ఈ ప్రమాదంలో ఒక ఎద్దుకూడా చనిపోయినది.

అభ్యుదయ యువజన సంఘం

హైదరాబాద్, జనవరి 23

అభ్యుదయ యువజన సంఘ దివ్తీయ వార్షికోత్సవం 26 వ తేదీ రిపబ్లిక్ దినంనాడు జరుగుతుంది. సాయంత్రం కార్యక్రమానికి శ్రీ వి.వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తారు. ఉదయం శ్రీ కె.ఎస్.నారాయణ జాతీయ పతాక వందనోత్సవం జరుపుతారు. శ్రీ [illegible] ఎల్. మహేంద్ర ఖుదలైనవారు ప్రసంగాలు చేసారు.

రేడియో

ఆదివారం, జనవరి 26, 1959

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 మంగళ వాద్యం, వందేమాతరం 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 బెంగారీబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు8-30 బెంగారీబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము 8-45 ప్రసార సమాప్తి.

9-15 విజయవాడ వలె 11-00 విజయవాడవలె.

మ॥ 12-30 మహిళా సమాజం; రిపబ్లిక్ దినోత్సవము: రూపకము 1-00 జాతీయ గీతాలు (స్టూడియో రికార్డింగ్) 1-30 బెంగారీబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 క్రికెట్ కామెంటరీ 3-15 విరామ సంగీతము (గ్రామఫోన్ రికార్డు) 3-30 క్రికెట్ కామెంటరీ 5-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 హిందీలో కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15సంగీత రూపకము(ఉర్దూ)7-30రిపబ్లిక్ దినసందేశము: శ్రీ భీమసేన్ సచార్, గవర్నర్ ప్రసంగపు తెలుగు అనువాదము 7-50 విరామ సంగీతము 8-00 నేనొక్కడనే కాను: రూపకము, రచన: "దాశరథి" 8-30 రిపబ్లిక్ దిన విశేష రూపకము (హిందీ) (ఢిల్లీనుంచి రిలే) 8-50 వాద్యబృందము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 విజయవాడ వలె 10-15 విజయవాడవలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి. 9-15 హైదరాబాద్ ఎ వలె 11-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 11-00 హైదరాబాద్ ఎ వలె 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 "బాలల రిపబ్లిక్ దినోత్సవము" (విశేష కార్యక్రమము) 3-00 ఎస్.వినాకపాణి, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ్: మృదంగం 4-00 హైదరాబాద్ ఎ వలె 5-05 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 3-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పుష్పాంజలి - ఆశుకవితా ప్రదర్శనము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 మాతృవందనం, బృందగానము 7-00 తెలుగున వార్తలు 7-15 బెంగారీబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము (హైదరాబాద్ నుండి రిలే) 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి. 9-15 రిపబ్లిక్ దిన పెరేడ్ వ్యాఖ్య (ఢిల్లీ నుండి రిలే) 11-00 బాగ్లావ క్రికెట్ సందేశరన్నింగ్ కామెంటరీ (మద్రాసు నుండి రిలే)

మ॥ 12-30 మహిళా సమాజం: రిపబ్లిక్ దినోత్సవ విశేష కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 ప్రకటింపబడును 1-30 నమోమంగళశ్రీ (స్టూడియో రికార్డింగ్)1-50 తెలుగున వార్తలు 2-00 పిల్లల రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమము 2-30 హైదరాబాద్ బి వలె 3-00 లలిత సంగీతం: జాతీయ గీతావళి 3-30 క్రికెట్ కామెంటరీ.

సా॥ 5-05 వాతావరణ సూచన, జగ్గయ్యపేట ఖాసిమ్‌సాహెబ్: బ్యాండు వాద్యము 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పుష్పాంజలి- ఆశుకవితా ప్రదర్శనము 7-30 రిపబ్లిక్ దిన సందేశము: శ్రీ భీమసేన్ సచార్, గవర్నర్ ప్రసంగపు తెలుగు అనువాదము (హైదరాబాదు నుండి రిలే) 7-50 ఫిల్మ్ సంగీతము (గ్రామఫోన్ రికార్డు) 8-00 నేనొక్కడనే కాను:(రూపకము)హైదరాబాద్ నుండి రిలే) 8-30 రిపబ్లిక్ దిన విశేష రూపకము (హిందీ) (ఢిల్లీ నుండి రిలే)8-50 గానసుధ(గ్రామఫోన్ రికార్డు) సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, డి.కె. పట్టమ్మాళ్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 పంచవర్ష ప్రణాళికా గీతాలు 9-30 జాతినిర్మాతల పాటలు (ఢిల్లీ నుండి రిలే)10-15 రాజధాని నగరంలో రిపబ్లిక్ దినోత్సవాలనుగూర్చి రేడియో ప్రకటన (హైదరాబాదు నుండి రిలే)

(తరువాయి 4 వ పేజీలో)

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉప్పుగూడ, హైదరాబాద్.

శనివారం 24-1-59

సన్న బియ్యం	68-0-0	78-8-0
దొడ్డు బియ్యం	52-8-0	58-0-0
బియ్యం అప్పుడ్లు	54-0-0	55-0-0
19 నెం. బియ్యం	54-4-0	57-0-0
గొట్టె బియ్యం	50-0-0	51-8-0
తెల్ల జొన్నలు	41-0-0	42-0-0
చట్టి	87-0-0	—
పచ్చ	35-0-0	—
పసుపు	54-8-0	59-0-0
కందులు	68-0-0	72-0-0
ఎర్రకందులు చి॥	65-0-0	69-0-0
పెసలు	56-0-0	58-0-0
మినుములు	61-8-0	63-0-0
శనగలు	70-0-0	78-12-0
ఉలవలు	36-4-0	37-0-0
బెల్లము	43-0-0	47-0-0
మిరప	90-0-0	180-0-0
చింతపండు	55-0-0	80-0-0
ఉల్లిగడ్డ	15-0-0	22-0-0
గోధుమలు	85-0-0	95-0-0
కుసుమలు	48-0-0	52-8-0
నువ్వులు	85-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	59-0-0	61-0-0
ఇలాతిపలుకు పె॥	92-0-0	93-0-0
ఆముదాలు	60-0-0	62-0-0
నూనె 12 సే॥	16-0-0	—
కందిపప్పు పె॥	90-0-0	93-0-0
కందిపప్పు చి॥	85-0-0	88-0-0
మినపపప్పు	78-0-0	80-0-0
పెసరపప్పు	80-0-0	88-0-0
శనగపప్పు	84-0-0	88-0-0
సిరశనగపప్పు	76-0-0	84-0-0
లంకపప్పు	77-0-0	78-0-0
ధనియాలు	93-12-0	103-0-0
యిలాలికాయ	82-0-0	83-0-0

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగల వర్తకులు

సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్.

తేజాపు బంగారం	117-00
కిసాన్ మార్క్ బిల్లలు	117-50
వెండి తు॥ 100 కి	195-00
వెండి తు॥ 1 కి	1-97
సవరన్	78-00

రోజు బట్టి రోజు, రూపాయికి 6 న.పై. తగ్గింపు

N. G. DRESSES

హెడ్ ఆఫీసు: మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాద్

బ్రాంచ్: నాంపల్లి, హైదరాబాద్

ఎడ్వెర్టిస్‌మెంట్‌లో చూసి స్టాలులో ఒక రూపాయికి ఒక ప్యాకెట్‌ను కొని 11 రూపాయిల వరకు లాభం పొందండి.

నేడే చూడండి! నేడే చూడండి!!

విజయవారి

మాయాబజార్

హ్యాపీడైజ్ సికిందరాబాద్ : ఆటలు: 2-30, 6-00, 9-30

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

కె. ఎస్. ఫిల్మ్స్ వారి

చక్కికానామ్ గాడి

అశోక్‌కుమార్, కిశోర్‌కుమార్, మధుబాల, అనూప్‌కుమార్, వీణ, కె. ఎన్. సింగ్, సజ్జన్, హెలెన్, కుక్కూ

దర్శకత్వం: సత్యన్ బోస్ సంగీతం: ఎస్.డి. బర్మన్ పాటలు: మజరూహ్

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

(TRUPIX) - విజయ రిలీజ్-

6 వ దిగ్విజయ వారం

ప్లాజా PLAZA సెసిల్ బి. డీమిల్లి సమర్పించు సికిందరాబాద్ ఫోన్: 6555

ది టెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

ఆటల సమయాలు : ఉ॥ 10, సా॥ 5, 9-30.

ఈ చిత్రాన్ని ఇంతవరకు చూడనివారు చూసే నిమిత్తం థియేటరు యజమాన్లు ప్రదర్శనను పొడిగిస్తున్నారని ప్రకటిస్తున్నారు.

రిపబ్లిక్ దినోత్సవ ప్రత్యేక ఆకర్షణ

అవర్ ఇండియా ఫిల్మ్స్ వారి

(Cima)

నా యిల్లు

నాగయ్య, టి.ఆర్. రాజకుమారి, గిరిజ, రామశర్మ, లింగమూర్తి

నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

రాజేశ్వర్ సికింద్రాబాద్

-ఉదయశ్రీ రిలీజ్-

11 వ దిగ్విజయ వారం!

నవ్వని వారిని నవ్వించి వినోదం కోసం చూచినా విజ్ఞానాన్ని కలిగించే సరసమైన సాంఘిక చిత్రం.....

జయంతివారి

పెళ్లినాటి ప్రమాణాలు

(Cima)

నటీనటులు:
నాగేశ్వరరావు
జమున
రంగారావు
రాజసులోచన
రమణారెడ్డి

నిర్మాత, దర్శకుడు:
కె. వి. రెడ్డి
(B. Sc. Hons)

దీపక్ హైదరాబాద్

అశోక్ నిజామాబాద్

28-1-59 నుంచి

రంజిత్ రాయచూర్

ఆటల సమయాలు:
2-15, 6-00, 9-30

-నవయుగ రిలీజ్-

కుటుంబ నియంత్రణ నగరంలో చర్చాగోష్ఠి

హైదరాబాద్, జనవరి 23

"కుటుంబ నియంత్రణ" విషయమై నేటి సాయంకాలం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో చర్చాగోష్ఠి జరిగింది. ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం ఏర్పాటు చేసిన "కుటుంబ నియంత్రణ వారం" సందర్భాన జరిగిన ఈ చర్చాగోష్ఠికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. వైద్యశాస్త్ర ప్రవీణులు కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ విషయాలను గూర్చి ప్రసంగించారు.

ఎకనమిక్స్, అండ్ స్టాటిస్టిక్స్ బ్యూరో డైరెక్టర్ డాక్టర్ పట్నాయక్ జనాభా పెరుగుగల ధోరణులనుగూర్చి, ఆంధ్రప్రదేశ్ సాధన సంపత్తిని గూర్చి వివరిస్తూ మన ఆర్థిక వ్యవస్థ చాలా వెనకబడి ఉండడం వల్లనూ, ఆర్థికాభివృద్ధి బహు మెల్లగా జరుగుతూ ఉండడం వల్లనూ కుటుంబనియంత్రణ సమస్య చాలా ప్రాముఖ్యం వహిస్తున్నదని అన్నారు. "జనాభా పెరుగుదలను ఆర్థిక వ్యవస్థతో సమన్వయం చేసే విధానాన్ని మన ప్రణాళికా నిర్మాతలు స్పష్టంగా నిర్వచించాలి. ఇటీవలి సంవత్సరాలలో జనాభా విపరీతంగా పెరిగిపోవడం ఆందోళనకు కారణమౌతున్నది. ప్రజల ఆర్థిక ప్రమాణాలను మనం హెచ్చించాలి. నానాటికీ పెరిగిపోతున్న జనాభా కు తిండి దొరికేటట్లు చూడాలి. లేకపోతే సర్వప్రయత్నాలూ చేసి కుటుంబాలు పెద్దవి కాకుండా చూడాలి" అని ఆయన అన్నారు.

కల్నల్ వాఘ్రే ప్రసంగిస్తూ కుటుంబీకుల ఆరోగ్యం దృష్ట్యా చూచినా, ఆర్థిక ప్రమాణాలను హెచ్చించే దృష్ట్యా చూచినాకుటుంబ నియంత్రణ అవసరమని అన్నారు. "తాతతండ్రుల నుండి రోగాలు సంక్రమించిన వారు పిల్లలు తనకుండా చేయాలి. రెండవది కుటుంబ నియంత్రణ పరిజ్ఞానం ప్రజలకు కలిగేటట్లు చేయాలి. మూడవది క్రమబద్ధమైన జీవితం గడపాలి. సామాన్య ప్రజలు ఆత్మసంయమం చేయాలి" అని కల్నల్ వాఘ్రే అన్నారు.

బొంబాయి రాష్ట్ర కుటుంబ నియంత్రణ ఆఫీసరు డాక్టర్ సుశీలాగోరే ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ అవసరమనే విషయాన్ని భారత ప్రభుత్వం వారు ఇదివరకే అంగీకరించినారనీ, ప్లానింగ్ కమిషను ఇందుకుగాను 5 కోట్ల రూపాయలు కేటాయించినదని అన్నారు. కుటుంబ నియంత్రణపై ప్రజలకు అభిమానం కలిగేటంతవరకూ పంచవర్ష ప్రణాళికలు జయప్రదం కావని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడుతున్నదని డాక్టర్ సుశీలాగోరే అన్నది. కుటుంబ నియంత్రణకు గర్భ నిరోధ సాధనలు వాడాలనీ, ఈ సాధనల ఉపయోగాన్ని గూర్చి ప్రజలకు తెలియజెప్పడానికి సుశిక్షితులైన వారిని నియమించాలని ఆమె కోరింది. "నేడు నగరంలో మూడు కుటుంబ నియంత్రణ కేంద్రాలను నేను చూచాను. కాని వాటిలో గర్భనిరోధ సాధనాలు తగినంతగా లేవు" అని ఆమె అన్నది.

కుటుంబ నియంత్రణను అమలు పరచడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి, జనాభాను అదుపులో పెట్టడము మొదలైన విషయాలను గూర్చి ప్రజారోగ్య శాఖ డైరెక్టరు డాక్టర్ శ్రీ ఆర్. నాయుడు, డాక్టర్ టహార్ కురాషీ, డాక్టర్ కనక దుర్గాంబ, డాక్టర్ జే. వి. దేశాయి, డాక్టర్ జి. సుబ్బారావుగారలు ప్రసంగించారు.

అధ్యక్షులు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి అంత్యోపన్యాసంతో సభ సమాప్తమైనది.

కుటుంబ నియంత్రణ సంఘం సంయుక్త కార్యదర్శిని డాక్టర్ పద్మావతి శాస్త్రి వందనాలు సమర్పిస్తూ కుటుంబ నియంత్రణకు తగిన వాతావరణము కల్పించడానికి, కుటుంబ నియంత్రణపై ప్రజలకు అభిమానం కలిగించడానికి సంఘం కుటుంబ నియంత్రణ వారాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.

ఆకాశవాణి

(8వ పేజీ తరువాయి)

1–30 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారాలు

సోమవారం జనవరి 26

మ॥ 12–30 మహిళా సమాజ స్త్రీల రిపబ్లిక్ దినోత్సవ విశేష కార్యక్రమము.

మ॥ 2–30 బాలల రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమము.

సా॥ 6–15 గ్రామస్థుల కార్యక్రమము, దీక్షాకంకణము: [illegible] 7–15 పుష్పాంజలి–ఆకాశవిహార [illegible] 7–30 రిపబ్లిక్ దిన సందేశము: [illegible] 8–00 "నీ [illegible] ఎక్కడనీకాదు" [illegible] రచన: దాశరథి 10–15 రిపబ్లిక్ దినము [illegible] కార్యక్రమాల నివేదిక

జయపూరులో ప్రిన్స్ ఫిలిప్

ఎడింబరో ప్రభువు గౌరవార్థ మహారాజు విందు

జయపూర్, జనవరి 23

ఎడింబరో ప్రభువు నేడు జయపూర్‌లో [illegible] గడిపారు. అక్కడ ఆయన మహారాజావారి రాజభవనమైన చంద్రభవనాన్ని, మహారాణి గాయత్రీదేవి పాఠశాలను సందర్శించారు. మహారాజు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.

ఎడింబరో ప్రభువు జయపూర్ చేరగానే రాజస్థాన్ గవర్నర్ శ్రీ గుర్‌ముఖ్ నిహాల్ సింగ్ ఆయనకు స్వాగతం చెప్పారు. అనంతరం మహారాణి గాయత్రీదేవి ఆయనకు పుష్పమాల వేసింది.

మహారాణి గాయత్రీ దేవి పాఠశాల వద్ద బాలికలు ఎడింబరో ప్రభువుకు హారతినిచ్చి, ఆయన నుదుట తిలకం పెట్టారు.

అక్కడినుంచి రాజదంపతులతో సహా ఎడింబరో ప్రభువు చంద్రభవనానికి వెడుతూ ఉండగా ఆ రెండుమైళ్ళ పొడవునా రాచబాట కిరువంకలా బారులుతీరి ఉన్న ప్రజలు అత్యుత్సాహంతో ఆయనకు జయజయ ధ్వానాలు చేశారు.

రాజమహల్ ముందు, ఎడింబరో ప్రభువు కారునుంచి దిగగానే, సింహద్వారానికి రెండుప్రక్కల ఉన్న పట్టపు ఏనుగులు తమ తొండాలను ఎత్తి ఆయనకు అభివందనం చేసినాయి.

రాజమహల్‌లో ఎడింబరో ప్రభువుకు అనేకమైన విశిష్ట వస్తువులు చూపబడినాయి. స్థానికవర్తక ప్రముఖుడొకడు ఆయనకు ఒక బాకును బహూకరించాడు. ఆ బాకు పిడినిండా రెంపులు పొదుగ బడినాయి.

రాజమహల్ నుంచి ఎడింబరో ప్రభువు రాజస్థాన్ విశ్వవిద్యాలయం మీదుగా సరిగ్గా నెరి విమానాశ్రయానికి వెళ్ళి విమానం ఎక్కారు.

జయపూర్ నుంచి బయలుదేరి ఆగ్రా చేరిన ఎడింబరో ప్రభువు, ఆగ్రాలో అడుగుపెట్టగానే సరాసరి తాజ్‌మహల్ సందర్శనానికి వెళ్ళారు. ఆయనతో పాటు గవర్నర్ వి. వి. గిరిగారు ఉన్నారు.

ఎడింబరో ప్రభువు గౌరవార్థం గవర్నర్ గిరి గారు నేడు రాత్రి ఒక విందును ఏర్పాటు చేస్తున్నారు.

వార ఫలాలు

(8వ పేజీ తరువాయి)

కుంటారు. మీ కార్యదీక్ష, పట్టుదల మీకు కార్యసాధన తెచ్చి పెడుతుంది. కుటుంబ విషయాలలో కొంచెం విసుగు చెందుతారు. డబ్బు ఇబ్బందులుండవు. డబ్బు ఖర్చు ఎక్కువ. పిల్లల ఆరోగ్యం అంతగా బాగుండదు. ఇతరులకు సహాయం చేస్తారు. దూరదేశపు వ్యవహారం ఒకటి నిర్ణయానికి వస్తుంది. వృత్తివ్యాపారాలు పెంపుదలగా ఉండును. ఉద్యోగంలో మార్పులుండవు. 25 నుంచి 28 గాయాలు, కోపం, వివాదాలు, ధననష్టం, 29,30,31, కార్యజయం, సంఘగౌరవం, అధికార్ల దర్శనం, ఉత్సాహం

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4, శ్రవణం, ధనిష్ట 1, 2)

మీరు ఒక వ్యవహారాన్ని [illegible] కుండా తీసుకువచ్చినది. ఇప్పుడు ఒక రూపానికి వస్తుంది. దీనినిగురించి పెట్టిన ఖర్చు, శ్రమలకు వస్తుంది. అప్పు దప్పులు అనుమానాలు, విసుగుదల పడుతూ ఉంటారు. ఒకప్పుడు వివాదాలు, సిబ్బంది రావచ్చు. అయితే మీ కార్యదీక్ష, సమయోచిత ఆలోచన మిమ్మల్ని కాపాడుతుంది. డబ్బు ఇబ్బందులుండవు. డాంబికానికి ఎక్కువగా ఖర్చు చేస్తారు. కుటుంబంలో ఆనందంగా గడిచిపోతుంది. ప్రయాణాలు మానుకోవడం మంచిది. వృత్తి వ్యాపారాలలో అనుకూల మార్పులు వచ్చును. ఉద్యోగంలో లోటుండదు. 25 నుంచి 28 కార్యసాధన, పుణ్యకార్యాలు, శుభ వార్తలు, ధర్మ ఖర్చులు, 29,30,31 అశాంతి, ఆరోగ్య భంగం, డబ్బు ఇబ్బందులు.

కుంభం

(ధనిష్ట 3,4 శతభిషం, పూర్వాభాద్ర, 1,2,3)

ఈ వారం మీకు యోగదాయకంగా ఉంటుంది. మీ ప్రయత్నాలు జయప్రదంగా సాగుతాయి. అధికార్ల సహాయం పొందుతారు. డబ్బు ఇబ్బందులుండవు. ఇతరులను తృప్తిపరచడానికి డబ్బు ఖర్చు చేస్తారు. బంధువులతో మాట పడవలసి ఉంటుంది. స్థిరాస్తి అభివృద్ధికి కాలం అనుకూలంగా లేదు. ఒక ఆప్తుని ప్రోత్సాహంతో ఒక పెద్ద ఆలోచన చేస్తారు. వాహనాల నిమిత్తం డబ్బు ఖర్చు అవుతుంది. భార్య, పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగంలో సంతోషకరంగా ఉంటుంది. 25 నుంచి 28 కార్యజయం, అధికార్ల దర్శనం, ధనప్రాప్తి, దేవతా కార్యాలు, 29,30,31 అనారోగ్యం, పండుగ ఖర్చులు, వృథా తిరుగుడు, వస్త

ప్రఖ్యాత నటుడు శ్రీ పృథ్వీరాజ్ గౌరవార్థం అల్పాహార విందు

హైదరాబాద్, జనవరి 24

పార్లమెంట్ సభ్యుడు, ప్రఖ్యాత నటుడు అయిన శ్రీ పృథ్వీరాజ్ కపూర్ గౌరవార్థం అఖిల హైదరాబాద్ పంజాబీ అసోసియేషన్ వారు "మిలాప్" పత్రికా కార్యాలయ ఆవరణలో నేటి సాయంత్రం అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

అల్పాహార విందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్లానింగ్ మంత్రి శ్రీ వి. వి. రాజు, హైదరాబాద్ మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు మున్నగు ప్రముఖులు అనేకమంది హాజరైనారు.

అతిథులకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి సీతాయుద్ధవీర్, "మిలాప్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ యుద్ధవీర్ స్వాగతం చెప్పారు.

జంటనగరాలలోని పంజాబీల తరపున శ్రీ పృథ్వీరాజ్‌కు హృదయపూర్వక స్వాగతం ఇస్తూ, శ్రీ పృథ్వీరాజ్ దేశంలోనేగాక, విదేశాలలో కూడా అఖండ ఖ్యాతి నార్జించుకున్న గొప్ప కళాకారుడు కనుక, ఆయనగురించి ప్రత్యేకించి పరిచయం చేయవలసిన అవసరం లేదని శ్రీ యుద్ధవీర్ అన్నారు.

తనకు లభించిన గౌరవానికి కృతజ్ఞతను తెలియజేస్తూ తాను దేశంలో అనేక ప్రదేశాలకు వెళ్ళానని, పంజాబీలు ఎక్కడ ఉన్నా ఐకమత్యంతో వ్యవహరిస్తూన్నారని శ్రీ పృథ్వీరాజ్ అన్నారు. పంజాబీలు ఎక్కడ ఉన్నప్పటికీ, తాము హిందూదేశవాసులనే భావంతో మెలగాలని శ్రీ పృథ్వీరాజ్ అన్నారు. మంచి ఎక్కడ కనిపించినా దానిని వారు స్వీకరించాలనీ, పంజాబ్ జీవన విధానంలో గల విశేషాలను ఇతర రాష్ట్రాల వారికి తెలియజెప్పాలని శ్రీ పృథ్వీరాజ్ అన్నారు.

తనమట్టుకు తాను నాటక రంగం ద్వారా దేశానికి సేవచేస్తున్నానని, తన వలెనే తన మిత్రులు, శ్రేయోభిలాషులు కూడా దేశప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకొని కృషి చేయాలని తనుకోరుతున్నానని శ్రీ పృథ్వీరాజ్ అన్నారు.

పంజాబీ సంఘం అధ్యక్షుడు శ్రీ మదన్‌గోపాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

అగ్నిజ్వాలలకు చెక్కుచెదరని కొత్త పెయింటు

అటన్ ఎయిర్ బేస్, మేనుసెట్స్, జనవరి 23

నిప్పుకు కరిగిపోని కొత్తరకం రంగును ఇక్కడ కనిపెట్టారు. ఆ రంగుపేసిన గోడలు 1700 డిగ్రీల ఉష్ణంగల మంటలలో ఒక గంటవరకు చెక్కు చెదరకుండా ఉన్నవనీ, ఇది అపూర్వ విషయమనీ తెలియచేశారు. న్యూయార్కుకు చెందిన అలిమ్ కార్పొరేషనూ, బాల్టిమోర్ పెయింట్ అండ్ కెమికల్ కార్పొరేషనూ సమిష్టిగా ఈ కొత్త రంగును కనిపెట్టి, తయారు చేస్తున్నవి.

భూగర్భ ప్రేలుడు ఫలితాల వెల్లడి

వాషింగ్టన్, జనవరి 23

"భూ గర్భంలో జరిగిన ప్రేలుళ్లను గుర్తించటం మనం అనుకొంటున్నంత సులభం కాదనీ, అది చాలా కష్టమైనదనీ తేల్చే మారణ ఫలితాలను అమెరికాలో వెల్లడి చేశారు. ప్రెసిడెంటు నియమించిన విజ్ఞాన సలహా సంఘం తేల్చిన సాంకేతిక నిర్ణయాలలో పై విషయం తేటతెల్లమయింది. అమెరికాలో జరిపిన అనేక భూ గర్భ ప్రేలుళ్ల ఫలితాలు ఈ అమెరికన్ శాస్త్రవేత్తలు పరిశోధించి ఆ విషయం తేల్చారు.

వాషింగ్టన్, జనవరి 23

వచ్చే సోమవారం నాడు ఇక్కడ జరుగనున్న భారత రిపబ్లిక్ దినోత్సవాలలో రాయబార వర్గాల వారంతా హాజరు కాగలరని అనుకుంటున్నారు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీకు ఈ వారం అన్ని విధాలా ప్రోత్సాహంగా ఉంటుంది. మీరు తలపెట్టిన పనులు ఆప్తులుగా ఉండేవారు మీకు శ్రమ లేకుండా అమర్చి పెడతారు. బంధుమిత్రాదులతో కులాసాగా కాలం గడిపేస్తారు. డబ్బు ఇబ్బందులుండవు వింత విందులకు జల్సాగా ఖర్చు చేస్తారు. పదిమందిలో గౌరవం పెరుగుతుంది. మీరు అనుకోనివ్యక్తులను కలుసుకుంటారు. శుభ సందేశాలు వచ్చును. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా గడిచిపోతుంది. కోర్టు వ్యవహారాలలో జయం కల్గుతుంది. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం [illegible] 25, 26 ప్రయాణ, పిల్లల అనారోగ్యం [illegible], 27 నుంచి 30 మనోవ్యాకులం, మనుష్య సహాయం, పుణ్యకార్యాలు 31 అనారోగ్యం, ధననష్టం.

నెహ్రూ మందలింపు

(1వ పేజీ తరువాయి)

నం ప్రధానమంత్రి. ఏవిషయాలో ఇది శాస్త్రీయమైన పద్ధతి కాదు. నేను తెప్పదలుచుకొన్నదిఅదేనని ఆయనతన్నారు

అనకు మూడు అధ్యక్షుడు డాక్టర్ ఎస్ వాలిస్కీ జహీద్ తన ప్రసంగంలో ప్రభుత్వ వైఖరిని విమర్శించారు భారతీయులను నిర్లక్ష్యంచేసి ప్రభుత్వం విదేశ నిధులను "దిగుమతి" చేస్తున్నదని ఆయన విమర్శించారు.

ఒక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణంలో ఒకనొక లోపాన్ని భారతీయ శాస్త్రజ్ఞులే బైటపెట్టి అది సవరించబడేటట్టు చేశారని ఆయన వెల్లడించారు

వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో సైతం ప్రభుత్వం భారతీయ శాస్త్రజ్ఞులతో సంప్రతించడం లేదని ఆయన విమర్శించారు.

ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో "తిరిగ్గా కూర్చుని ప్రభుత్వాన్ని దుయ్యబట్టటం" ఆశ్చర్యకరంగా ఉన్నదని ప్రధాని శ్రీ నెహ్రూ సంఘాన్ని మందలించారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలను మీరు దుయ్యబట్టటానికి హక్కు ఉంటే ఉండవచ్చును. ప్లానింగ్ కమిషన్ మొదలు ఎన్నో శాఖలు, ఎందరో అధికారులు నెలల తరబడి తర్జనభర్జనలు జరిపిన అనంతరం నిర్ణయాలు గైకొనబడుతుంటాయి. మీరు ఏదో ఒక గంటసేపు తీరికగా సమావేశమై ఇష్టమొచ్చినట్టు తీర్మానించటం తగదు. అది తగని విధానం."

భవిష్యత్ భారత చరిత్రలో యువ శాస్త్రజ్ఞులకు అధిక ప్రాముఖ్యం ఉండగలదనీ, కొత్తగా వస్తున్న యువ శాస్త్రజ్ఞులు ప్రశంసాపాత్రులనీ ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ ప్రసంగం ముగిసిన తర్వాత సమావేశం మామూలు వ్యవహారాలను పరిశీలించినది. వర్తమాన సంవత్సరానికి ప్రొఫెసర్ పి. సి. మహలనోబిస్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

తెగుళ్ళు తగలని కొత్తరకం వేరుశెనగ విత్తనాలు

రాలీ, నార్త్ కరోలినా, జనవరి 23

పరమాణు రేడియేషన్ ప్రయోగం ద్వారా ఇక్కడ ఒక శాస్త్రజ్ఞుడు ఏ విధమైన వ్యాధులకూ, తెలుళ్ళకూ గురికాని కొత్తరకం వేరుశెనగ విత్తనాలు ఉత్పత్తి చెయ్యగలిగాడు. "ప్రాథమిక ఉత్పత్తుల శాస్త్రంలో ఒక మైలురాయి" అని ఆప్రయోగాన్ని మెచ్చుకొన్నారు. నార్త్ కెరోలినా స్టేట్ కాలేజీకి చెందిన కొందరు శాస్త్రజ్ఞులు ఆ కొత్తరకం మొక్కను గురించి కృషిచేయ ప్రారంభించారు. వేరుశెనగ గింజల్లో రేడియోధార్మికశక్తిని [లోడ్డింగ్] ప్రయోగించారు. తత్ఫలితంగా ప్రకృతి సిద్ధంగా వేలాది సంవత్సరాలకు గానీ జరగని కొన్ని మార్పులు ఆ గింజలు పొందినవి. వచ్చే ఏడాది ఆ కొత్త వేరుశెనగ విత్తనాలను కొద్దిపాటిగా రైతులకు సరఫరా చేస్తారు.

ఎలక్ట్రిక్ మోటారుతో నడిచే కొత్తరకం మోటారు కారు

షికాగో, జనవరి 23

ఉదజనివాయువు, ప్రాణవాయువు ఇంధనాలను మిశ్రమం చేయటం మూలంగా ఉత్పత్తి అయ్యే శక్తితో నడిచే అతి వేగపు ఎలక్ట్రిక్ మోటార్లుతో ఇక ముందు మోటారుకార్లు నడపవచ్చునని ఒక అమెరికన్ మోటారు కార్ల సంస్థ అధికారులు తెలియజేశారు. క్రిస్లర్ కార్పొరేషన్ తాలూకు డుసాటో విభాగం వారు ఆ మోటారు కారు చిన్న నమూనా ఒకదానిని ఇక్కడ ప్రదర్శించారు. ఒక తరం గడవక పూర్వమే ఆ మోటారు కార్లను ఉత్పత్తి చేయటం ప్రారంభం కావచ్చునని ఆ ఉద్యోగులు అన్నారు.

వరంగల్ వార్తలు

వరంగల్, జనవరి 22

స్థానికంగా ప్రజలకు చార్‌మినార్ సిగరెట్లు, కిరసనాయిల్ అసలు ధరలకు లభ్యంకాకపోవటంపట్ల ఆంధ్ర ప్రదేశ్ గుమస్తాల ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ అరుసం కొమురెల్లి తన విచారాన్ని వ్యక్తపరుస్తూ, ప్రభుత్వం తక్షణం విచారణ జరిపి ధరలను అరికట్టాలని కోరారు.

* * *

వరంగల్, జనవరి 22

శ్రీ యం. వీరస్వామిగారి అధ్యక్షతన వరంగల్ జిల్లా సినీమా ప్రేక్షక సంఘ సర్వసభ్య సమావేశం నిన్న భారత్ సేవక్ సమాజ్ కార్యాలయంలో జరిగింది ప్రధాన కార్యదర్శి శ్రీ డి. హనుమంతరావు నివేదికను సమర్పించారు.

మార్చి నెలలో రాజమండ్రిలో జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ సినిమా ప్రేక్షక సంఘ ప్రథమ మహా సభలకు ముగ్గురు ప్రతినిధులను ఈ సంస్థ పక్షంగా పంపటానికి తీర్మానించారు. -స్వ.వి.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press Mukarramjahi Road Hyderabad, Editor: K. S. Subrahmanyam.

లఘు పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకత

అసిస్టెంట్ డైరెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 24

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచటంలో చేయవలసినది ఇంకా చాలా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న ఇక్కడ పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ల సమావేశంలో అన్నారు.

సామాన్య ప్రజలకు వృత్తి కల్పించే నిమిత్తం రాష్ట్రంలో లఘు పరిశ్రమలను, గృహపరిశ్రమలను అభివృద్ధి పరచటం అవసరమని శ్రీ సంజీవరెడ్డిగారు ఉద్ఘాటించారు. ఇట్టి చిన్నతరగతి పరిశ్రమలలో నవీనవర్ధతులను ప్రజలకు తెలియచెప్పటంవల్ల అధికారులు ఎంతో మేలు చేసినవారు కాగలరని ఆయన అన్నారు

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు సమావేశాన్ని ప్రారంభించారు. లఘు పరిశ్రమలను, అభివృద్ధి పరచటంలో అసిస్టెంట్ డైరెక్టర్లు ప్రధానపాత్ర వహించవచ్చునని ఆయన అన్నారు.

చేతివస్త్రాలు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు పట్టుపరిశ్రమ, తదితర లఘు, గృహపరిశ్రమలను గూర్చి సమావేశం సమీక్షించినది.

పరిశ్రమల డైరెక్టర్ శ్రీ అనిల్ డే సమావేశానికి అధ్యక్షత వహించారు

మంత్రి శ్రీసంజీవయ్యపర్యటన

హైదరాబాద్, జనవరి 23

స్థానిక స్వపరిపాలన, కార్మికశాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు జనవరి 25 వ తేదీన ఇక్కడినుండి కారులో కామారెడ్డి వెళ్ళి అనాడే నగరానికి తిరిగి వస్తారు.

లండన్‌లో రిపబ్లిక్ దినోత్సవాలు

లండన్, జనవరి 23

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఈ నెల 26 వ తేదీ రాత్రి భారత రాయబార కార్యాలయంవారు ఏర్పాటు జేస్తున్న విందుకు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, ఆయన సతీమణి ముఖ్య అతిథులుగా ఉంటారు.

హాంగ్‌కాంగ్, జనవరి 23

బెర్లిన్ విషయమై రష్యాచేసిన ప్రతిపాదనలు కడు సముజసంగా ఉన్నాయనీ, వాటిని పశ్చిమ రాజ్యాలు తిరస్కరించటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని చైనాప్రధాని శ్రీ చౌ ఎన్-లై నేడు పెకింగ్‌లో తూర్పు జర్మనీ ప్రధాని గ్రోటో వోల్ గౌరవార్థం చేసిన విందు సందర్భంగా అన్నారు.

అరబ్ రిపబ్లిక్, బ్రిటన్ దేశాల దౌత్య సంబంధాలు

కైరో, జనవరి 23

గత వారం పొడి సంతకాలు చేసుకున్న అరబ్ రిపబ్లిక్ బ్రిటన్ దేశాల ఆర్థిక ఒప్పందాలపై నేడు సంతకాలు జేయటంతో పరస్పర సమ్మతికు సంబంధించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీకి ఒక అత్యవసర లేఖ వ్రాశారు.

బ్రిటన్, అరబ్ రిపబ్లిక్ దేశాలదౌత్య సంబంధాలు పునరుద్ధరించబడాలని శ్రీ లాయిడ్ వ్రాశారు. పూర్తి దౌత్యసంబంధాలు నెలకొల్పుకోవటానికి ఇష్టపడని పక్షంలో కైరో బ్రిటిష్ విదేశాంగశాఖ సిబ్బందిని నియమించటానికైనా అంగీకరించ వలసిందిగా ఆయన వ్రాశారు.

ఆర్థిక వివాదాల పరిష్కార ఒప్పందానికి, దౌత్య సంబంధాలను పునరుద్ధరించటానికి ఎట్టి సంబంధమూ లేదని అధ్యక్షుడు నాసర్ భావిస్తున్నట్టు ఆయన సన్నిహితులద్వారా తెలుస్తున్నది. చిన్న స్థాయిలో దౌత్య సంబంధాలను నెలకొల్పుకోటానికి కూడా అరబ్ రిపబ్లిక్ అంగీకరించేటట్టు కనిపించటంలేదని తెలుస్తున్నది.

నేడే చూడండి! నేడే చూడండి!!

శోభనాచల పిక్చర్స్‌వారి

కీలుగుఱ్ఱం

అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి

సాగర్ – హైదరాబాద్

(Trupix)

జపానులో భూకంపం

పూనా, జనవరి 24

జపాన్‌లోని టోక్లుప్రాంతంలో పెద్ద భూకంపం సంభవించినట్టు మొన్న ఉదయం ఇక్కడ సీస్మోగ్రాఫ్ యంత్రాలు రికార్డు చేశాయి పూనా నగరానికి 4302 మైళ్ళ దూరంలో భూకంపం సంభవించినది.

శ్రీ ఢేబర్ పదయాత్ర కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 24

వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి సంబంధించిన ఉద్యమం సందర్భంగా గ్వాలియర్ సమీపంలో గల ప్రాంతాలలో ఈ నెల 30 వ తేదీన ఏర్పాటు చేసిన పదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ పాల్గొనగలరని తెలుస్తున్నది.

హాలీవుడ్, జనవరి 23

గడచిన బుధవారంనాడు మరణించిన ప్రఖ్యాత ఫిల్మ్ నిర్మాత సిసిల్ బి. డిమిల్లీ భౌతిక దేహానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగినవి.

బెల్గ్రేడ్, జనవరి 24

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రతినిధివర్గం పంపబడటం లేదని నేడు ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చినది.

WANTED

Bonafide agents for Zahirabad and Sirisilla to sell 'Andhra Janatha" on their own responsibility. Cash security essential. For particulars, contact.

The Manager,
"Andhra Janatha"
Gandhi Bhavan, Hyderabad.

గిల్డ్ ఆఫ్ సినీ ఆర్టిస్టెంట్స్
(ఆంధ్రప్రదేశ్)
సహాయార్థం
కురుక్షేత్రం
(ముచ్చటైన మూడు ట్రూపులతో, సినీ కళాకారుల సమ్మేళనముతో)
రేపటి జనవరి 25 న రాత్రి 10గంటలకు గాంధీభవన్ హాలు, హైద్రాబాదు.
—: తారాగణం:—
1. వ కృష్ణ: శ్రీమతి కనకం(సినీనట)
2. వ ,, : అబ్బూరి వరప్రసాదరావు
3. వ ,, : వేమూరి రామయ్య
అడ్డంకి, పులిపాటి, కలపర్రు, వెంట్రప్రగడ, కోమలి, కాంతాదేవి తదితరులు
—: టిక్కెట్లు దొరుకు స్థలం:—
నెల్లూరుపేట్ మిలిటరీ హోటల్, నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపమున
ప్రవేశ రుసుములు: 10, 5, 3 & 2
డ్రామా రోజు హాలు వద్ద ఉదయం నుండి టిక్కెట్లు అమ్మబడును.

7 వ దిగ్విజయ వారం!
పారిజాత పిక్చర్స్ వారి
ఫిర్ సుభహోగీ
రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, బలరాజ్ సాహ్ని, జగదీశ్, కమల్‌కపూర్, నానా పల్సికర్
నిర్మాత, దర్శకుడు: రమేష్ సైగల్
సంగీతం: ఖయ్యాం
రాయల్ – హైదరాబాద్
నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
(Trupix) – శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ –

శుక్రవారం, 30-1-59 న, మ॥ 2-30 గంటలకు గొప్ప విడుదల!
ప్రత్యేక ఆశయంతో నిర్మించబడిన ఈ చిత్రం స్త్రీలకు వర ప్రసాదం వంటిది
శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ వారి
సతీ సుకన్య
కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం, అమ్మాజీ
దర్శకత్వం: చంద్రమోహన్ సంగీతం: ఘంటసాల
రాజేశ్వర్ సికిందరాబాద్
కమల్ హైదరాబాద్
లక్ష్మీ-సంగమ్
— మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ —
(TRUPIX)

విజయవంతమైన 6 వ సంయుక్త వారం
అన్నపూర్ణా వారి
మాంగల్యబలం
సావిత్రి, రాజసులోచన, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి
నిర్మాత: డి. మధుసూధనరావు
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
"మనిషికి చిన్నవాడే విడివడని బంధమేర్పడినది. కాని, పెద్దల వైషమ్యాల కారణంగా మన బృందమాలు వేరయినాయి. నువ్వు ప్రేమిస్తున్నది నీ భర్తనేగని నీవు గ్రహించలేక పోతున్నావు. కాని, పరిస్థితి తెలావున్నా "మాంగల్యబలమే" మరల నీకం చేస్తుంది."
ప్యాలెస్ - హైద్రాబాద్ అజంతా - సికింద్రాబాద్ రామా - వరంగల్
(Trupix) నేడు 3 ఆటలు: 2–30, 6–00, 9–30 — నవయుగ రిలీజ్ —